RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 262, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 ఆదివారం - 22 - డిసెంబర్ - 2024 , వెల రూ.5/-

ఇక గంటలోపే తిరుమల శ్రీవారి దర్శనం..
## టీటీడీ సరికొత్త ప్లాన్ రెడీ!



క్యూలైన్‌లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పని లేకుండా కేవలం గంటలోపే దర్శనం

శ్రీవారి దర్శనాన్ని మరింత సౌలభ్యం చేసేందుకు బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ సరికొత్త ప్రణాళికను సిద్ధం

ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో
## సమావేశమై, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు



కువైట్ చేరుకున్న ప్రధాని మోదీకి భారతీయ సాంప్రదాయంలో ఘన స్వాగతం..

కువైట్ సిటీలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సేన్ హండాను కూడా ప్రధాని మోదీ కలిశారు

కొబ్బరి రైతులకు న్యూ ఇయర్ గిఫ్ట్..
## కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం




కొబ్బరి పంటసాగు వ్యయం గత కొంతకాలంగా గణనీయంగా పెరిగింది. అటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో కొబ్బరికి, కొబ్బరినూనెకు డిమాండు కూడా పెరిగింది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. కొబ్బరి కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ చేసిన సిఫార్సులకు ప్రధాని మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపారు. మిగతా..2లో

ఏపీలో మరోసారి
## భూకంపం..



- ప్రకాశం జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు
- ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో కంపించిన భూమి
- ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకొచ్చిన జనాలు
- ఇటీవలే తెలుగు రాష్ట్రాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5గా నమోదు

# నా తండ్రి పేరు చెప్పుకుని ఇక్కడి వరకు రాలేదు

- నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి
- రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు కూడా రైతుబంధు ఇచ్చారని రేవంత్ మండిపాటు
- అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శ
- ఆర్థిక ఉగ్రవాదులను వదిలేద్దామా? అని ప్రశ్న



కేటీఆర్, హరీశ్ రావులకు రేవంత్ రెడ్డి సవాల్

ఏం చేసినా వద్దంటున్నారని రేవంత్ ఫైర్
గుంటూరులో చదువుకున్న తెలివితేటలు లేవు
గన్ మన్లు లేకుండా మూసీకి వెళ్దామని సవాల్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తండ్రి పేరు చెప్పుకుని తాను ఈ స్థాయికి రాలేదని చెప్పారు. ఒక్కొక్కడిని తొక్కుకుంటూ ఇక్కడి వరకు వచ్చానని అన్నారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతుబంధు అమలులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. శాసనసభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు, సాగులో లేని భూమి రైతులకు కూడా రైతుబంధు ఇచ్చారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనుల్లో పోయిన భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని దుయ్యబట్టారు. రాళ్లకు, రప్పలకు కూడా రైతుబంధు ఇద్దామా? అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమయిందని మిగతా..2లో

అల్లు అర్జున్ ను ఎందుకు
## ఓదార్చుతున్నారు?



సినీ ప్రముఖులపై రేవంత్ రెడ్డి ఫైర్

సంధ్య థియేటర్ ఘటనకు అల్లు అర్జున్ కారణం

కోమాలో ఉన్న చిన్నారిని ఒక్క సినీ ప్రముఖుడు కూడా పరామర్శించలేదు

సినీ నటుడిని అరెస్ట్ చేస్తూ రాద్ధాంతం ఎందుకు మిగతా..2లో

# అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్..

ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు ఉండదు

- మహిళ మృతి చెందినా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లలేదు
- అల్లు అర్జున్ ను డీసీపీ బలవంతంగా కారు ఎక్కించారని వెల్లడి
- బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారు



హైదరాబాద్: సినీ హీరో అల్లు అర్జున్ పై శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. అల్లు అర్జున్ మనిషేనా అని ప్రశ్నించిన రేవంత్... ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, థియేటర్ బయట పరిస్థితి బాగోలేదని, మీరు ఇక్కడ నుంచి వెంటనే వెళ్లిపోకపోతే పరిస్థితి అదుపుతప్పుతుందని మిగతా..2లో



## కాలయాపన తప్ప 'ఫ్రీ బస్' అమలుపై చిత్తశుద్ధి లేదు

కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు

టీడీపీ , జనసేన పార్టీలకు కాలయాపన తప్ప ఇచ్చిన హామీ నిలబెట్టుకునే బాధ్యత కనిపించడం లేదు

అధికారం చేపట్టిన 6 నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి దాటవేశారు

ఏపీలో మందుబాబులకు
# న్యూ ఇయర్ గిఫ్ట్..

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్ తగ్గిస్తున్నట్లు ప్రకటన

వివిధ బ్రాండ్ల మద్యం ఒక్కో క్వార్టర్ ధర ఎంఆర్‌పిపై రూ.30 వరకూ తగ్గింపు

ఎక్కడైనా ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా కఠిన చర్యలు

షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ లీడర్లకు కూడా వార్నింగ్



అమరావతి: ఏపీలో మందుబాబులకు న్యూ ఇయర్ గిఫ్ట్ ఇచ్చింది ప్రభుత్వం. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్ తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో పలు బ్రాండ్లపై క్వార్టర్‌కు రూ.30 వరకు మిగతా..2లో

రాష్ట్రంలో 95 శాతం చిన్న..
## సన్నకారు రైతులే



- రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారు
- ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే
- రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయి
- వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం



## ఉచిత బస్సు పథకం... ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!

మహిళలకు ఉచిత బస్సు పథకంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

ముగ్గురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు సభ్యులుగా సబ్ కమిటీ

# మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం

- రూ.105 కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నాం
- ఓట్ల కోసం పనిచేయడంలేదు
- పవన్ సర్కార్‌లో భాగాస్వామి అయ్యాడంటే.. ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో ఉన్నట్టే..
- ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారు



అల్లూరి సీతారామరాజు జిల్లా : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, మిగతా..2లో

నేటి శుభోదయ
ఆదివారం - 22 - డిసెంబర్ - 2024

## ఇక గంటలోపే తిరుమల శ్రీవారి దర్శనం..
# టీటీడీ సరికొత్త ప్లాన్ రెడీ!

తిరుపతి: కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం ఇప్పుడు చాలా ఈజీగా మారనుంది. క్యూలైన్‌లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పని లేకుండా కేవలం గంటలోపే దర్శనం చేసుకుని బయటకు వచ్చేయొచ్చు. శ్రీవారి దర్శనాన్ని మరింత సౌలభ్యం చేసేందుకు బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనాలు పూర్తి చేసేలా కార్యచరణను టీటీడీ అధికారులు రూపొందించారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని శ్రీవారి దర్శనానికి గురువారం నుంచే ప్రయోగాత్మకంగా అమలు చేయడం ప్రారంభించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వారం రోజుల పాటు ఈ టెక్నాలజీని ప్రయోగాత్మంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియ విజయవంతమైతే ఈ నెల 24వ తేదీన జరగబోయే పాలక మండలిలో దీనికి ఆమోదం తెలపనున్నట్లు పేర్కొన్నారు.

ఏఐ టెక్నాలజీతో దర్శనం ఎలా అంటే..

గంటలోపే దర్శనం చేయించడానికి మొదటగా భక్తుల ఆధార్ కార్డు నంబర్, ఫేస్ రికగ్నేషన్ రసీదు ఇస్తారు. అందులో వారికి శ్రీవారి దర్శన సమయాన్ని సూచిస్తూ ఒక టోకెన్ అందిస్తారు. ఈ టోకెన్ తీసుకున్న సందర్శకులు వారికి సూచించిన సమయానికి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోగానే ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్‌లో స్కానింగ్ అనంతరం క్యూ లైన్‌లోకి పంపుతారు. గంట సమయంలోపే స్వామివారి దర్శనం పూర్తవుతుంది. ఈ టోకెన్ల జారీకి దాదాపు 45 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బందితో పని లేకుండా ఏఐ టెక్నాలజీని తిరుమల కొండపై అమలు చేయనున్నారు. ఈ విధానం అమలుకు ఏఐ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు నాలుగు విదేశీ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. వాటి ద్వారా ఏర్పాట్లు చేశారు. ఈ విధానం సక్సెస్ అయితే భక్తులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. అయితే క్యూలైన్లను మెయింటైన్ చేయడమే కాకుండా, వీఐపీలను ఎంతగా నియంత్రిస్తే అంతగా భక్తులకు సరైన సేవలు అందే అవకాశం ఉందని బీఆర్ నాయుడు ట్విట్టర్(ఎక్స్) వేదికగా అభిప్రాయపడ్డారు.

## ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో
# సమావేశమై, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు

ఢిల్లీ: రెండు రోజుల పర్యటనకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కువైట్ చేరుకున్నారు. కువైట్ చేరుకున్న ఆయనకు భారతీయ సాంప్రదాయంతో ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో సమావేశమై, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపుతారు. ఇక కువైట్‌లో ఉంటున్న భారతీయులను కలుసుకుంటారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన కోసం (డిసెంబర్ 21) కువైట్ చేరుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. కువైట్ చేరుకున్న వెంటనే ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. అనంతరం కువైట్ సిటీలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సేన్ హండాను కూడా ప్రధాని మోదీ కలిశారు. ప్రధాని మోదీ కువైట్ రాకతో అక్కడ నివసిస్తున్న ప్రవాసాంధ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధాని నరేంద్ర మోదీ రాక గర్వించదగిన క్షణం. ఇది భారతీయుల పెద్ద విజయం అంటూ ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం విశేషం. గతంలో ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. భారతదేశం- కువైట్ మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి. రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటనలో ప్రధానాంశంగా ఉంటుందని భారత అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందం కోసం కువైట్‌తో చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. కువైట్ పర్యటనలో ప్రధాని మోదీ, అబ్దుల్లా అల్ బరూన్, అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌లను కలిశారు. అబ్దుల్లా అల్ బరూన్ అరబిక్‌లో రామాయణం, మహాభారతాలను అనువదించారు. అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్ రామాయణం, మహాభారతం అరబిక్ వెర్షన్‌లను ప్రచురించారు. మన్ కీ బాత్‌లో కూడా వీరి ప్రయత్నాల గురించి ప్రధాని మోదీ ప్రశంసించారు.

## కొబ్బరి రైతులకు న్యూ ఇయర్ గిఫ్ట్..
# కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం

ఢిల్లీ: కొత్త సంవత్సరాది వేళ కొబ్బరి రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. కొబ్బరి రైతులకు మేలు చేసేలా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 2025 సీజన్‌కు సంబంధించి కొబ్బరి కనీస మద్దతు ధర ను పెంచే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మిల్లింగ్ కొబ్బరి ధర క్వింటా రూ.11,582గా, బాల్ కొబ్బరి ధరను రూ.12,100గా నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశం ఈ మేరకు పెంచిన కొబ్బరి కనీస మద్దతు ధరకు ఆమోదముద్ర వేసింది. 2024తో పోలిస్తే 2025 సీజన్‌లో మిల్లింగ్ కొబ్బరి కనీస మద్దతు ధర క్వింటాకు రూ.422 పెంచారు. అలాగే బాల్ కొబ్బరి కనీస మద్దతు ధర రూ.100 మేర పెంచారు. పెరిగిన కొబ్బరి పంటసాగు వ్యయంతో పాటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో కొబ్బరికి, కొబ్బరినూనెకు ఉన్న డిమాండు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ చేసిన సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధరను నిర్ణయించినట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలిపారు. కొబ్బరి రైతులకు రాబడి పెంచేందుకు, కొబ్బరి సాగుబడిని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం దోహపడే అవకాశముంది.

కొబ్బరి కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం..

మరీ ముఖ్యంగా కొబ్బరి సాగుబడి ఎక్కువగా ఉండే కేరళ సహా దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లోని కొబ్బరి రైతులకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఎక్కువ ప్రయోజనం చేకూర్చనుంది. సాగుబడి వ్యయం పెరిగిన నేపథ్యంలో కనీస మద్దతు ధరను పెంచాలని ఈ రాష్ట్రాల్లోని రైతులు గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆ మేరకు ఇప్పుడు కనీస మద్దతు ధరను పెంచడం పట్ల కొబ్బరి రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# ఏపీలో మరోసారి భూకంపం..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి స్వల్ప భూకంపం సంభవించింది. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలంలో శనివారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు నమోదయాయి. ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో పలు చోట్ల భూమి కంపించింది. దీంతో జనాలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ల, తూర్పుకంభంపాడులో ప్రకంపనలు వచ్చాయని స్థానికులు చెప్పారు. ముండ్లమూరు ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. తాళ్లూరు, గంగవరం, రామభద్రాపురం, ఇతర గ్రామాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. ఇళ్లు, ప్రభుత్వ ఆఫీసుల నుంచి జనాలు బయటకు పరిగెత్తారు. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలను భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా రిక్టర్ స్కేల్ పై 5 తీవ్రత కలిగిన భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. గోదావరి పరిసర ప్రాంతాలతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో కూడా ప్రకంపనలు నమోదయ్యాయి.

# కాలయాపన తప్ప 'ఫ్రీ బస్' అమలుపై చిత్తశుద్ధి లేదు

అమరావతి : మహిళలకు ఫ్రీ బస్ పథకం అమలుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. టీడీపీ , జనసేన పార్టీలకు కాలయాపన తప్పా ఇచ్చిన హామీ నిలబెట్టుకునే బాధ్యత కనిపించడం లేదని ట్విట్టర్ వేదిక ద్వారా విమర్శించారు. అధికారం చేపట్టిన 6 నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి దాటవేశారు. బస్సులు కొంటున్నాం అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంత్రివర్గ ఉప సంఘం పేరుతో మరికొన్ని రోజులు సాగతీతకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం కల్పించడంలో ఇన్ని బాలారిష్టాలు ఎందుకని ఆమె చంద్రబాబును ప్రశ్నించారు. చిన్న పథకం అమలుకు కొండంత కసరత్తు దేనికోసమని నిలదీశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే పథకం అమలు చేసి చూపించారని గుర్తు చేశారు. ఉన్న బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు కదా ? పథకం అమలును బట్టి అదనపు ఏర్పాట్లు చేసుకున్నారని తెలిపారు. జీరో టిక్కెట్ల కింద నెలకు రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవా ? మహిళల భద్రతకు మీకు మనసు రావడం లేదా ? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించేందుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ యాజమాన్యం చెప్తుంటే మీకొచ్చిన ఇబ్బంది ఏమిటని పేర్కొన్నారు. కనీసం నూతన సంవత్సర కానుక కిందైనా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్..

మొదటి పేజి తరువాయి



పరిస్థితి అదుపుతప్పుతుందని డీసీపీ చెప్పినా... సినిమా చూసి వెళతానని అల్లు అర్జున్ చెప్పారని మండిపడ్డారు. మీరు వెళ్లకపోతే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరించి, ఆయనను బలవంతంగా కారులో ఎక్కించారని తెలిపారు. బయటకు వచ్చిన తర్వాత కూడా అక్కడి నుంచి నేరుగా వెళ్లిపోకుండా... కారు రూఫ్ టాప్ నుంచి బయటకు వచ్చి, చేతులు ఊపుతూ వెళ్లాడని విమర్శించారు. అంత జరిగిన తర్వాత కూడా చేతులు ఊపుతూ ఉన్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఒక మహిళ మృతికి అల్లు అర్జున్ కారణమని చెప్పారు. ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించబోమని రేవంత్ స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు కుదరవని, టికెట్ ధరల పెంపు ఉండదని అన్నారు.

# నా తండ్రి పేరు చెప్పుకుని ఇక్కడి వరకు రాలేదు

మొదటి పేజి తరువాయి



పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమయిందని రేవంత్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారని... మళ్లీ రాళ్లకు, రప్పలకు రైతుబంధు ఇవ్వాలని అంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకుని ఉంటే తాము కూడా ప్రతిపక్షంలో ఉండేవాళ్లమని చెప్పారు. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదని అన్నారు. శాసనసభలో బీఆర్ఎస్ నేతలు చిల్లరగా వ్యవహరించినా తాము ఓపికగా ఉన్నామని రేవంత్ చెప్పారు. అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్ సభకు రావడం లేదని, ఉపాధ్యక్షుడు కేటీఆర్ వస్తున్నారని అన్నారు. అర్ధరాత్రి ఓఆర్ఆర్ ను అమ్మి రెండో విడత రుణమాఫీ నిధులిచ్చారని విమర్శించారు. స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయికి బీఆర్ఎస్ చేరుకుందని... ఆ పార్టీ తలుచుకుంటే రూ. 7 లక్షల కోట్ల రాష్ట్ర అప్పు కూడా తీర్చేస్తుందని రేవంత్ అన్నారు. రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ నేతల వద్దే ఉందని చెప్పారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ. 72 వేల కోట్లు అయితే... ఒక్క కేసీఆర్ మాత్రమే రూ. 6 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకున్న ఆర్థిక ఉగ్రవాదులను వదిలి పెట్టాలా? అని ప్రశ్నించారు.

### కేటీఆర్, హరీశ్ రావులకు రేవంత్ రెడ్డి సవాల్

నల్గొండ జిల్లాకు మూసీ మురుగు నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే... బీఆర్ఎస్ పార్టీ కాళ్లలో కట్టెలు పెడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన వద్దంటారు, ఫ్యూచర్ సిటీ వద్దంటారు, రుణమాఫీ వద్దంటారు, ఇండస్ట్రీ పెడతామంటే వద్దంటారు... ఇంకేం చేయాలని ప్రశ్నించారు. తనకు గుంటూరులో చదువుకున్న తెలివితేటలు లేవని... సామాన్యుడి తెలివితేటలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ లో కూడా కొందరు మంచి వాళ్లు ఉన్నారని రేవంత్ అన్నారు. వాళ్లంతా విధిలేని పరిస్థితిలో అక్కడ ఉన్నారని చెప్పారు. వాళ్లంతా తనకు కావాల్సిన వాళ్లేనని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను సవాల్ చేస్తున్నానని... మూసీకి వెళ్దాం రావాలంటూ ఛాలెంజ్ చేశారు. గన్ మన్లు లేకుండా మూసీకి వెళ్దామని సవాల్ విసిరారు. 21 ఏళ్ల అనుభవం ఉందని హరీశ్ రావు చెప్పుకుంటున్నారని... ఆ అనుభవంతో స్పీకర్ మీద దాడి చేస్తారా? అని ప్రశ్నించారు.

# రాష్ట్రంలో 95 శాతం చిన్న.. సన్నకారు రైతులే



హైదరాబాద్: రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.

# మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం

మొదటి పేజి తరువాయి



ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. "ఇందాక పాత్రికేయ సోదరులు అడుగుతున్నారు.... ఈ పార్లమెంటు స్థానం మీ కూటమికి దక్కలేదు కదా అన్నారు. వాళ్లకి నేను ఒకటే చెప్పాను... మాకు ఓట్లు వేయని ప్రజల కోసం కూడా మేం పనిచేస్తాం... మేం ఓట్ల కోసం ఇలా చేయడం లేదు... ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.105 కోట్లు ఖర్చు పెడితే లబ్ధి పొందేది 4,500 మంది గిరిజనులు మాత్రమే... పైగా వాళ్లు మాకు ఓట్లు కూడా వేయలేదు... అభివృద్ధే మాకు ముఖ్యం అని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని స్పష్టం చేశారు.


### పవన్ సర్కార్‌లో భాగాస్వామి అయ్యాడంటే..
### ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో ఉన్నట్టే..

ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ భాగస్వామి అయ్యాడంటే.. ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో వున్నట్టే లెక్క అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజల ఆవేదన, బాధ తెలుసుకోవడం కోసమే అటవీ ప్రాంతంలో పర్యటించామన్నారు. రూ.105 కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల కోసమో, ఓట్ల కోసం మా ప్రభుత్వం పనిచేయదని.. ప్రజల కష్టాలు, కన్నీళ్లలో మేం వున్నామని కచ్చితంగా చెబుతున్నామన్నారు. 19 పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మంతి పర్యటనలో గిరిజనుల సమస్యను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకున్నారు. 'డోలీ మోతల విముక్త ఏపీ'లో భాగంగా మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యమని.. ప్రభుత్వం మారింది, పంచాయతీ సర్పంచ్లు తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామన్నారు. 100 మంది జనాభా ఉన్న గ్రామాలకు రోడ్లు నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ మహా సంకల్పమని వెల్లడించారు. ఏటా రూ.350కోట్లు రహదారులు, ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నమ్మకం గెలుచుకోవడానికి ఇక్కడకు వచ్చాను.. ఐదేళ్ల పనితీరు గమనించి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. తాను, ముఖ్యమంత్రి మనసు పెట్టకపోతే ఇవాళ ఏజెన్సీలో రోడ్లు లేవన్నారు. ఫైనాన్స్ ఎలా హ్యాండిల్ చెయ్యాలో తెలియదు.. ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం వాటిని పరిష్కరించడం మాత్రం తెలుసన్నారు. జనవరిలో రూ.250కోట్లు రహదారుల నిర్మాణం కోసం కేంద్రం నిధులు ఇవ్వనుందని తెలిపారు. తిట్లు తిన్నాం.. కుటుంబ సభ్యులను టార్గెట్ చేసినా భరించి నిలబడ్డాం.. దాని ఫలితం ఇవాళ ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లభించిందన్నారు. గంజాయిని ఒక సామాజిక సమస్యగా చూడాలని పవన్ అన్నారు. గంజాయి గిరిజన ఆచార వ్యవహారాలు దాటి కమర్షియల్ అయిందన్నారు. యువత, పిల్లలు చెడిపోవడానికి గంజాయి కారణమంటూ వ్యాఖ్యానించారు. మత్తులో ఇటీవల కడపలో టీచర్పై దాడి చేసి కొందరు విద్యార్థులు దారుణంగా ప్రవర్తించారన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు కల్పిస్తామన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గంజాయి సాగు వదిలేయమని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గంజాయి గ్రామాలను దాటి ఎక్స్‌పోర్ట్ వరకు వెళ్లడంతో ఏపీ గంజాయి కేపిటల్గా మారిందని మండిపడ్డారు. గంజాయిని మీరు వదిలే వరకు మిమ్మల్ని వదలనన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. తనకు గిరిజన ఆచార వ్యవహారాలు చాలా ఇష్టమని పేర్కొన్నారు. మీ ఇంట్లో ఒక వ్యక్తి ప్రభుత్వంలో ఉన్నాడనీ గుర్తు పెట్టుకోవాలన్న ఆయన.. మంచి పని చేసే వాడికి ఆపద ఉండదు.. ఉండకూడదు.. దీనిని తాను బలంగా నమ్ముతానన్నారు. సినిమా కోసం తాను ఎప్పుడూ కల కనలేదని.. దేశం కోసం, ప్రజల కోసం కల కన్నానన్నారు. మనసు, బుద్ధి కలిస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సినిమా పరిశ్రమ ఇక్కడికి రావాలని.. విదేశాలలో ఉండే చాలా సుందరమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఇటువంటి చోట షూటింగ్లు చేస్తే స్థానిక గిరిజనులకు ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## అల్లు అర్జున్ ను ఎందుకు
# ఓదార్చుతున్నారు?

హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు హీరో అల్లు అర్జున్ కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. థియేటర్ వద్దకు హీరో, హీరోయిన్లు రావద్దని చెప్పినప్పటికీ లెక్క చేయకుండా అల్లు అర్జున్ వచ్చారని తెలిపారు. ఆ సందర్భంగా తొక్కిసలాట చేసుకుని మహిళ మృతి చెందిందని... ఆమె కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై ప్రభుత్వం ప్రకటన చేయాలంటూ ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ శాసనసభలో కోరారు. ఈ క్రమంలో రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో సంధ్య థియేటర్ గురించి మాట్లాడాల్సి వస్తుందని తాను అనుకోలేదని... ప్రస్తుతం ఈ వ్యవహారం దర్యాప్తు దశలో ఉందని... అందువల్ల ఎక్కువగా మాట్లాడటం సరికాదని... దర్యాప్తు అధికారి ఇబ్బంది పడే అవకాశం ఉందని రేవంత్ చెప్పారు. సంధ్య థియేటర్ వద్దకు రావద్దని చెప్పినప్పటికీ అల్లు అర్జున్ వచ్చారని తెలిపారు. ఎక్స్ రోడ్ ముందు నుంచే రోడ్ షో చేసుకుంటూ కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుతూ వచ్చారని... ఆ సమయంలో అభిమానులు వేల సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో రేవతి చనిపోయారని, ఆమె కుమారుడికి బ్రెయిన్ డ్యామేజ్ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ర్యాలీగా వెళ్లడం వల్లే తొక్కిసలాట జరిగిందని రేవంత్ చెప్పారు. 20 రోజులుగా ఆసుపత్రిలో చిన్నారి కోమాలో ఉంటే ఇంత వరకు ఒక్క సినీ ప్రముఖుడు కూడా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించలేదని రేవంత్ విమర్శించారు. అల్లు అర్జున్ కు కన్ను పోయిందా? కాలు పోయిందా? ఎందుకు అందరూ ఆయన దగ్గరకు వెళ్లి ఓదారుస్తున్నారని మండిపడ్డారు. ఒక సినీ నటుడిని అరెస్ట్ చేస్తే ఇంతర రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉచిత బస్సు పథకం...
# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!



అమరావతి: ఏపీ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. దాంతో ఈ స్కీమ్ అమలు ఎప్పుడెప్పుడా అని మహిళలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుతెన్నుల పరిశీలనకై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు మంత్రులతో ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపింది. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం ఎలా అమలు అవుతోంది, అక్కడి విధివిధానాలు, ఏపీలో ఎలా అమలు చేస్తే బాగుంటుంది తదితర విషయాలపై మంత్రుల కమిటీ వీలైనంత త్వరగా నివేదికను, సూచనలను ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ఏపీలో ఈ పథకం అమలు కానుంది.

## ఏపీలో మందుబాబులకు
# న్యూ ఇయర్ గిఫ్ట్..

మొదటి పేజి తరువాయి



పలు బ్రాండ్లపై క్వార్టర్‌కు రూ.30 వరకు రేటు తగ్గనుందట.

పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి...

అధికారంలోకి రాగానే తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూటమి పార్టీలు హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సీఎంగా ఛార్జ్ తీసకోగానే.. చంద్రబాబు.. ఆ దిశగా తీవ్ర కసరత్తు చేసి నూతన మద్యం పాలసీని ప్రవేశపెట్టారు. అయితే నాణ్యమైన మద్యం అందుబాటులోకి వచ్చినప్పటికీ.. ధరలు మాత్రం పెద్దగా తగ్గలేదని మందుబాబులు చిన్నబుచ్చున్నారు. వారికి లేటెస్ట్ గుడ్ న్యూస్ ఏంటంటే.. ప్రభుత్వం చర్చలు అనంతరం సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్‌ను తగ్గించేశాయి. దీంతో సదరు కంపెనీల నుంచి రాష్ట్ర బెవరేజస్ సంస్థ లిక్కర్ కొనే రేటు తగ్గింది. ఈ కారణంగా వివిధ బ్రాండ్ల మద్యం ఒక్కో క్వార్టర్ ధర ఎంఆర్‌పిపై రూ.30 వరకూ తగ్గుతోందట. ఇది మద్యం ప్రియులకు ఊరటనిచ్చే విషయంగానే చెప్పాలి. ఇక లిక్కర్ రేట్స్ విషయంలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలానే బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే.. ఆ షాపులకు మొదటి తప్పు కింద రూ.5 లక్షలు ఫైన్ వేయనున్నట్లు తెలిపారు. రెండోసారి అదే తప్పు రిపీట్ చేస్తే షాపు లైసెన్స్ క్యాన్సిల్ అవుతుందని క్లియర్ కట్‌గా చెప్పేశారు. ప్రతి షాపు దగ్గర ధరల పట్టిక బోర్డులు ఉండాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలతో పాటుగా.. టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ లీడర్లకు కూడా వార్నింగ్ ఇచ్చారు.

## కారంపూడిలో ఘనంగా వైఎస్ జగన్ బర్త్ డే వేడుకలు



**(నేటి శుభోదయ):** 21 డిసెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బర్త్ డే వేడుకలు శనివారం కారంపూడి పట్టణంలో వైస్సార్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. కారంపూడి లో జరిగిన వేడుకల్లో వైసీపీ నాయకులు, జగన్ అభిమానులు పాల్గొన్నారు. వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ లో జగన్ చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకుడు షేక్ అక్బర్, పట్టణ అధ్యక్షులు బొమ్మిన ఆల్లయ్య, జడ్పీటీసీ. షఫీ, కొమ్ము చంద్రశేఖర్, షేక్. అరిఫ్, వేముల లింగయ్య, కిల్ల.కాశీ, గుండేబోయిన శివ, జానపాల్ నాయక్, మస్తాన్, జిలాని, నిమ్మకాయ బాజి,వైసీపీ మహిళలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## పెదనందిపాడు లో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



**(నేటి శుభోదయ):** 21 డిసెంబర్ గుంటూరు జిల్లా పత్తిపాడు : గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గ పెదనందిపాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా మాజీ మండల కన్వీనర్ షేక్ కాసిం పీరా ఆధ్వర్యంలోకేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు తదుపరి పేద ప్రజలకు దుస్తుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెదనందిపాడు మండల వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు ..

## అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం



**(నేటి శుభోదయ):** డిసెంబర్-21: ఆమనగల్లు:అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం దశలవారీగా మంజూరు చేస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవ చైతన్య కాలనీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పేదవారికి ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు లబ్ధి చేకూరుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ హేమలత కాంగ్రెస్ నాయకులు మల్లె పాకుల జగదీష్,జంతుక గిరి,కర్నే రాజు,జనార్ధన్,వార్డు మహిళలు కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మణ్ ఆహిరే డాక్టర్ వెంకట కుమార్ మార్గదర్శకత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలు



గండిపేట ప్రతినిధి(నేటి శుభోదయ): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాళ్లు కాలనీలలో స్వచ్ఛత శ్రమదాన్ నిర్వహించారు. ఐసిఏఆర్-ఎన్ఏఏఆర్ఎం రాజేంద్రనగర్లో డాక్టర్ లక్ష్మణ్ ఆహిరే, డాక్టర్ వెంకట కుమార్, మార్గదర్శకత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించ బడాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత శ్రమదాన్ నిర్వహించారు. ఈ శ్రమదాన్ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పాల్గొని, ప్రతివారం కనీసం 2 గంటల పాటు ఈ సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని, సమాజాన్ని చైతన్యపరచడానికి మరియు శుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడో వాడు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్,అలాగే కాలనీ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి, మరిన్ని కాలనీ సభ్యులందరూ ఉత్సాహంగా శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

శంషాబాద్ ప్రతినిధి(నేటి శుభోదయ): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా బిజెపి పార్లమెంట్ సభ్యులపై దాడికి నిరసనగా, రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజు నుంచి అడుగడుగునా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమాన పరుస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి రావాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన శాంతియుతంగా నిరసన తెలిపారు. బీజేవైఎం నాయకులను అరెస్టు చేసి కంచన్బాగ్ పిఎస్ కు తరలించడం జరిగింది. బీజేవైఎం నేతలను విడుదల చేశారు.







# ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

విస్సన్నపేట:నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల కేంద్రంలో కొండూరు రోడ్డు నందు ఉన్న వైస్సార్ విగ్రహం దగ్గర ఈ రోజు వై యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణ పార్టీ అధ్యక్షుడు యస్ కుటుంబరావు అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగింది,మొదటగా వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం భారీ కేక్ కట్ చేసి మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన రెడ్డికి పార్టీ శ్రేణులు ఘనంగా శుభాకాంక్షలు తెలియచేసారు,ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వాలు ప్రజలు సుభిక్షంగా ఉన్నారని,పాలన చేయటంలో అన్ని వర్గాలకు మేలు చేసిన ఏకైక పార్టీ ఉంది అంటే అది జగన్ మోహన రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం మాత్రమే అని అన్ని వృత్తుల వారికి ప్రభుత్వం నుండి అనేక రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని ఇచ్చిందని,గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి కుటుంభంలో ఏదో ఒక రకమైన ప్రభుత్వ పథకం ద్వారా లబ్ది చేకురిందని దళారులు లేని ఏకైక ప్రభుత్వం వైసిపి అని నేరుగా లబిదారులకు పథకాలు అందించిన ఘనత వైసిపి కి దక్కుతుందని,ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం భూటకపు వాగ్దానాలతో గద్దెను ఎక్కి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలుచేయాలని దుస్తితిలోకి ప్రజలను తెచ్చిందని టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చి 5 నెలలు అయినా కూడా హామీలను నెరవేర్చాలేని అసమర్థ పాలన కొనసాగుతుందని,ఈ ప్రభుత్వంలో పెక్షన్ మాత్రమే అరకొరగా చేస్తూ అందులో కూడా కోతలను విధించి అర్హత కలిగిన పెక్షన్ దారులను కూడా స్వార్ధంతో ఒడపోసి ఎందరినో నడి రోడ్డు మీదకు విసిరేస్తుందని ఎన్నికల హామీ ఏ ఒక్కటి చేయలేని ప్రభుత్వం ఉంది అంటే కూటమి ప్రభుత్వమే అంటూ చెపుతూ మళ్ళీ వైసిపి లోనే ప్రజలకు మేలు జరుగుతుంది అందుకు ప్రజలు భాద్యతగా పార్టీ కోసం పని చేయాలని మళ్ళీ సుస్థిర ప్రభుత్వాన్ని అందించగల సత్తా ఉన్న ఒకే ఒక్క నాయకుడు మన జగన్ మోహన రెడ్డి అంటూ పార్టీ స్టరేణులు సమిష్టిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీమతి భూక్యా రాణి మాట్లాడుతూ చిరునవ్వే ఆయుధంగా,పోరాడే గుణమే బలంగా,మహానేత వైఎస్ఆర్ ఆశయాలే వారసత్వంగా, పేదలు,బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే వైఎస్ జగన్ అభిమతమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలును అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముంగా జయరాజు,మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ నాయకులు ఓలేటి దుర్గారావు,గ్రామ సర్పంచ్ శ్రీమతి సదుపాటి నాగమల్లేశ్వరి,పార్టీ జిల్లా నాయకులు సిరసానీ ప్రకాష్,ఎంపిటిసి లు గడ్డల.మల్లయ్య,మేడా.తిరుపతిరావు, వార్డు సభ్యులు పార్టీ శ్రేణులు కార్య కర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## దేశంలో మతోన్మాదాన్ని అమలు చెయ్యడం కోసమే డా:బిఆర్ అంబేద్కర్ పై బీజేపీ దాడి





రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహనికి పాలభిషేకంతో శుద్ధి చేసి పూల మాలల వేసినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరియు కుల సంఘాల నాయకులు ఆధ్వర్యంలోలి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మాట్లాడుతూ దేశాన్ని మతాల పేరుతో విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోనీ బిజెపి ప్రభుత్వం మరోసారి తన నిజ స్వరూపాన్ని పార్లమెంట్ సాక్షిగా బయట పెట్టుకోడం జరిగిందని అన్నారు. రాజ్యాంగంపైన దాడి చేస్తూ వస్తూ,నేడు అంబేద్కర్ ను అవమానపరుస్తూలి కించపరుస్తూ పార్లమెంట్ లోనే మాట్లాడం సిగ్గు చేటు. అని తీవ్ర ఆగ్రహం వ్యక్త చేసారు.డా:%దీ=% అంబేద్కర్ పట్ల,భారత రాజ్యాంగం పట్ల బిజెపి ప్రభుత్వం ఎంత మూర?ంగా ఉందో అర్థమవుతుందని ముక్తకంఠంతో ఆరోపించారు తన మతోన్మాద ఏజెండా అమలు జరగకపోవడానికి రాజ్యాంగమే అడ్డుగా నిలుస్తుందని భావించిన అమిత్ షా,మోడీ నేడు అంబేద్కర్ పైన నీచమైన వ్యాఖ్యలు చేయడం జరిగింది తన వ్యాఖ్యాలను విరమిచ్చుకోనీ,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,తక్షణమే అమిత్ షా ను మంత్రివర్గం నుంచి తొలగించాలని రాజేంద్రనగర్ సర్కిల్ లో ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జయంతి సో కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గొడుగు సంజీవ, మాజీ అధ్యక్షులు పంబల రాజు, పత్యార నరసింహ, ప్రసాద్, సంతోష్, కార్తీక్ నాని ,బండి రాజు, కిష్టయ్య, రవికుమార్, సంజు, ఎస్ శంకర, తదితరులు పాల్గొన్నారు.


## రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు

### ప్రమాదాల జరిగే ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు.

రాజేంద్రనగర్ ప్రతినిధి **(నేటి శుభోదయ):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి ఓల్డ్ కర్నూల్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఎక్కడ చూసినా గోతులమయంతో కూడిన రోడ్డు నిత్యం భారీ వాహనాలలో నుంచి చిన్న వాహనాలు నిత్యం ప్రమాదాలకు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డుపై ఏర్పడ్డ గోతులను పూడ్చడంలో ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని కారణంగా అమాయక ప్రజలు రోడ్డు బారిన ప్రమాదాల గురవుతున్నారు. సంబంధించిన పరిస్థితి చాలా విషమంగా ఉంది. ఈ రహదారిపై గుంతల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. శనివారం ఉదయం తాజాగా జరిగిన ఘటనలో కాటన్ లోడ్ ఉన్న ఆటో రహదారి మీదున్న గుంతను తప్పించుకోలేక పాల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. క్రేన్ సాయంతో ఆటోను పైకి లేపారు. ఈ రహదారిపై ఇలాంటి ప్రమాదాలు వరుసగా జరుగుతున్నా, అధికారులు సమస్యను పరిగణనలోకి తీసుకోకపోవడం లేదు అని ప్రజల ఆగ్రహానికి కారణమైతున్నారు.. గతంలో కూడా ఒక వ్యక్తి తీవ్రమైన ప్రమాదానికి గురై మృత్యువుకు దగ్గరగా చేరాడు. రాత్రి సమయాల్లో వీధిదీపాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు మరింతగా పెరిగిపోతున్నాయి. ప్రజలు మరియు వాహనదారులు స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారిని సరిదిద్దాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కానీ, నిధుల లేమి అనే సాకుతో సమస్యను కొట్టివేస్తున్నట్లు ఈ విషయం పై ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులు ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ ప్రమాదాలపై రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ సభ్యులు స్పందించి ప్రమాదాలను గుర్తించేందుకు వీలుగా గోతులమయంగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాద సూచికలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలోఏర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీష్, కిషోర్ రెడ్డి, రవి తదితరులు ఉన్నారు







## ఇందిరమ్మ గృహాలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఇస్తున్నారా.. తెలంగాణ ప్రభుత్వం ఖజానా నుంచి ఇస్తున్నారా

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్

**(నేటి శుభోదయ):** డిసెంబర్-21:ఆమనగల్లు:ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. ఆమనగల్లు పట్టణంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది. ప్రజల చేత ఎన్నుకున్న మాజీ స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు. వారిని పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అధికారులు ఇల్లు ఇల్లు తిరిగి సర్వే చేయడం ఎంతవరకు కరెక్ట్ అని కాంగ్రెస్ పార్టీ నుండి నిధులు ఇస్తున్నారా లేక రాష్ట్ర ఖజానా నుంచి నిధులు ఇస్తున్నారా ముందు అధికారులు తేల్చాలి. స్థానిక ఎన్నికలు పెట్టకుండా తాజా,మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులను పక్కనపెట్టి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సర్వే చేయడం కరెక్టు కాదు. మీకు చేతనైతే ఎన్నికలు పెట్టండి. కాంగ్రెస్ పార్టీ నాయకులను స్థానిక ప్రజా ప్రతినిధులను చేయండి లేకపోతే అధికారులు బలవుతారు. తస్మాత్ జాగ్రత్త బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్,బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డె వెంకటేష్,ఎఎంసి మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్,మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ సమావేశం



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ డివిజన్ సమావేశం బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉప్పర్ పల్లి పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ కార్యదర్శి మరియు రాజేంద్రనగర్ డివిజన్ సభ్యత్వ ఇంచార్జ్ డాక్టర్ ప్రేమ్ రాజ్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో పార్టీ క్రియాశీలక సభ్యత్వం మరియు డివిజన్ లోని బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వై శ్రీధర్ బొక్క బాల్ రెడ్డి మొంద్ర కొమురయ్య గోనె శ్రీకాంత్ రెడ్డి శత్రజ్ఞ పవన్ కుమార్ కరుణాకర్ గౌడ్ సాగర్ మహేష్ ప్రకాష్ నాయక్ సరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్ ఎం . 48 గంటల ధర్నాలో పాల్గొన్న సిఐటియు నాయకులు





రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): ఏ ఎన్ ఎం . 48 గంటల ధర్నాలో భాగంగా శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి 294 పిల్లర్ దగ్గర రాస్తారోకో నిర్వహించి ధర్నా చేయడం జరిగిందిలి దగ్గర జరుగుతున్న ఏ ఎన్ ఎం ల 48 గంటల ధర్నాకు పూర్తి మద్దతు తెలియజేస్తున్న సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిఎం కరుమయ్య. సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్. ఇరువురు హాజరై వారు మాట్లాడుతూ.... గతంలో ఉన్నటువంటి ఏ ఎన్ ఎం సమస్యలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏఎన్ఎంల సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారు అనేకమార్లో ధర్నాలు పోరాటాలు చేస్తున్న సందర్భంలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు తెలియజేసి మా ప్రభుత్వం వస్తే మేము తప్పకుండా ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అనేక ధర్నాలలో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి మ్యానిఫెస్టోలో ఏ ఎన్ ఎం ఇలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేస్తామని మాట ఇవ్వడం జరిగింది . కానీ ఇప్పుడు రాత పరీక్ష రాయాలని మళ్ళీ మాట మార్చడం జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకొని ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులరేషన్ చేయాలి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిఎంహెచ్ఓ ఆఫీస్ లో ముందు నిరసన 48 గంటలు చేస్తా ఉన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఈ 48 గంటల నిరసన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇవ్వడం జరుగుతోంది జేఏసీ ఆధ్వర్యంలో వెంటనే పరిష్కరించని ఎడల రాబోయే రోజుల్లో మళ్ళీ ఎలాంటి పోరాటాలు చేయాలని జేసి నిర్ణయం వరకు తెలియజేయడం జరుగుతుందని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘంలి రాజేంద్రనగర్ మండల కార్యదర్శి డి వెంకటయ్య, కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా కోశాధికారి భాస్కర్ ,కాంటాక్ట్ ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లు సర్వే ప్రక్రియను పరిశీలించిన కమీషనర్ బి,శరత్





గండిపేట ప్రతినిధి(నేటి శుభోదయ): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర. కమిషనర్ శరత్ చంద్ర కార్పొరేషన్ పరిధిలోని ఈ రోజు ఉదయం 11.00 గంటలకు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 7వ డివిజన్ లోని పి అండ్ టి కాలనీ, 8వ డివిజన్ లోని భవాని కాలనీ మరియు 18వ డివిజన్ లోని అభ్యుదయ నగర్ కాలనీ లలో సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, మరియు బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం సమర్పణ



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎక్సైజ్ సీఐ కి సిపిఎం పార్టీ నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిఎం కురుమయ్య మాట్లాడుతూ.... రాజేంద్రనగర్ సర్కిల్లోని అనేక బడుగు బలహీన వర్గాల .బాబుల్ రెడ్డి నగర్ .పద్మశాలి పురం .కాటేదాన్ ఇండస్ట్రియల్ . బుద్వేల్ రైల్వే స్టేషన్ .వెంకటేశ్వర కాలనీ .నేతాజీ నగర్ .శ్రీరామ్నగర్ కాలనీ. బస్తీలో స్లం కాలనీలో గంజాయి విచ్చలవిడిగా అమ్మడం జరుగుతోంది ప్రశ్నించిన వారిపై దాడులు జరుగుతాయి. ఉదాహరణకు ఇటీవల కాలంలో ఎర్రబోడలో ఒక కారు యజమాని ప్రశ్నించినందుకు కారుపై దాడి చేయడం జరిగిన ఘటన మీకందరికీ తెలిసిందే అలాగే ఒక హెయిర్ కటింగ్ షాపులో వారు ప్రశ్నిస్తే వారిపై దాడి చేయడం జరిగింది. అతి చిన్న వయసు చదువుకొని ఆటలాడే వయసులో పిల్లలు మత్తుకు బానిసలై చెడిపోతున్నారు. మిడిల్ క్లాసు బస్సులలో రోజువారి పనులు చేసుకుని ఉదయం సాయంత్రం వచ్చి పోతున్న మహిళా కార్మికుల మరియు చిరు వ్యాపారుల పైన ఇలాంటి ఆకతాయిలు దాడులు చేస్తా ఉన్నారు కాబట్టి వీటిపైన మీరు చర్య తీసుకుని వెంటనే గంజాయి లాంటి మత్తు పదార్థాలు అరికట్టాలని వారి డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జజాల రుద్ర కుమార్. రాజేంద్రనగర్ మండలం భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు. బచ్చలకూర స్వామి. బి.వెంకటయ్య. సిఐటియు నాయకులు. మన్యం .యాదగిరిలి తదితరులు పాల్గొన్నారు.. సిఐ అందుబాటులో లేని కారణంగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీస్ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది.

## ఘనంగా ఏపీ మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



దమ్మపేట ప్రతి నిది దొడ్డా వినోద్ **(నేటి శుభోదయ):** స్థానిక మండల కేంద్రం లో వై ఎస్ ఆర్ సి పి పార్టీ నాయకులు జగన్ జన్మదిన సందర్భంగా అభిమానులు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం లో జగన్ పేరిట ప్రత్యేక పూజ కార్యక్రమం లు నిర్వహించారు, అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు, గవర్నమెంట్ హాస్పిటల్, మట్ట సత్యనారాయణ హాస్పిటల్ లో పేషెంట్ లకు పాలు పండ్లు పంచారు ఈ సందర్భంగా దమ్మపేట వై ఎస్ ఆర్ సిపి అభిమానులు మాట్లాడుతూ, 175 నియోజక వర్గలో ఒంటరి గా పోటీ చేసి నైతికంగా గెలిచాం అనీ అన్నారు ఈ కార్యక్రమం లో వై ఎస్ ఆర్ సిపి అభిమానులు చారుగుండ్ల ప్రదీప్, అడపా సాయి బొల్లినా ఉదయ్,కొండా యుగంధర్,శ్రీరామ్,బాబ్జాన్,శ్రీకాంత్ బత్తుల సాయి,నాగు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ హెలినా గారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు



విస్సన్నపేట:నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): మాన సేవే మాధవ సేవ అని నమ్మిన సిద్ధాంతాలతో పని చేస్తూ వైద్య రంగంలో అగ్రగామిగా విశేష సేవలు అందిస్తూ ప్రజాదరణ కలిగిన వైద్య నిపుణురాలు డాక్టర్ హెలీన పుట్టిన రోజు సందర్భంగా ఒక్క విస్సన్నపేట మండలంలోనే కాదు చుట్టు ప్రక్కల మండలాల నుండి గ్రామాల నుండి అనేక మంది వివిధ రకాల మాధ్యమాల్లో ద్వారాను, ప్రత్యక్షంగానూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు,మానవతా వాదంతో ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా వైద్య సేవలు అందించి ప్రజా వైద్యురాలుగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ హెలీనా ప్రజలకు చేసిన చేస్తున్నా అనేక సేవా కార్యక్రమాలు అన్ని ఇన్ని అని చెప్పటానికి లేదనే చెప్పాలి ప్రసూతి వైద్యంలో అందే వేసిన హస్త వాడిగా పేరు గడించిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ హెలీన అని మహిళలకు ప్రసూతి సమయంలో ఎంతటి జటిలమైన సమస్యను అయినా సునాయాసంగా పూర్తి చేసి వేల మంది ప్రాణాలను కాపాడుతున్న కలియుగ దైవంగా ప్రత్యక్షంగా చూసిన వారు చెపుతుంటారు అలాంటి సహృదయ సహృదయం కలిగిన హెలినా గారి పుట్టిన రోజు సందర్భంగా వేల సంఖ్యలో ప్రజలు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెంటచింతల గ్రామ శివారు లో గలా మాదిగ ల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రం




**(నేటి శుభోదయ):** 21 డిసెంబర్ పల్నాడు జిల్లా రెంటచింతల : ఈ రోజున రెంటచింతల మండలం రెంటచింతల గ్రామంలో పంచాయితీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభ లో రెంటచింతల గ్రామ శివారు లో గలా మాదిగ ల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చిన మహాజన సోషలిస్టు పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ అమరారపు శ్యామేలు ఝాను తదితరులు

## తెలంగాణ టిడిపి సభ్యత్వంలో సరికొత్త చరిత్రను లిఖిస్తాం

### కాలే శివ టిఎన్ఎస్ఎఫ్ కల్వకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి




**(నేటి శుభోదయ):** డిసెంబర్-21మాడ్గుల: మండలంలోని నాగిల్ల గ్రామంలో టిడిపి సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా టీఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ కాలే శివ మరియు మాజీ ఎంపిటిసి సత్తయ్య ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కాలే శివ మాట్లాడుతూ నాగిల్ల గ్రామంలోని ప్రజలు టిడిపి పార్టీ పట్ల విశ్వసీయతను,విధేయతను ప్రజల పట్ల ఎల్లప్పుడూ చూపుతున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయం నడుస్తుందని,కానీ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన,ప్రజల తరపున పోరాడుతుందని తెలిపారు.టిడిపి పార్టీ ఎల్లప్పుడూ సామాన్య ప్రజలకు కష్ట సుఖాలలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారనిఈ సందర్భంగాతెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సత్తయ్య, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు

## జె.కె.సి.టి,ట్రస్ట్ డైరీ...! క్యాలెండర్లను ఆవిష్కరించిన శాసనసభాపతి.. అయ్యన్నపాత్రుడు



వి.ఆర్.పురం,(నేటిశుభోదయ)డిసెంబర్21:-నూర్ భాషా దూదేకుల మహాగర్జన,రెండవరోజు విజయవంతంగా ముగిసింది. తొలుత నూర్ భాషా దూదేకుల నూతన భవన్ ద్రోణం రాజు నగర్ పెందుర్తిలో శాసనసభపతి అయ్యన్నపాత్రుడు లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఎం కన్వెన్షన్ హాల్లో!జరిగినరెండవ రోజు! శనివారం ఉమ్మడి జిల్లా దూదేకుల జనగర్జన కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమంలోఅధ్యక్షులుగా ఇస్మాయిల్ వ్యవహరించారు. అనంతరం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ 2025 క్యాలెండర్! మరియు డైరీను, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,దూదేకులు అనేది జాతి కాదని,కేవలంవృత్తి మాత్రమే నిర్ణయించడం సరైనది కాదని అన్నారు.నాటి రోజుల్లో సిమ్మింగ్ మిల్స్ లేక దూదినిసేకరించి శుభ్రపరిచి దానినుండి స్వచ్ఛంగా సేకరించిన దూదితో పరుపులు వంటితయారుచేసే వృత్తిని ఎంచుకున్న ముస్లింలే నేటి నూర్ భాషా




దూదేకులుగా పిలవబడుతున్నారని ఆయన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లో ఉన్న నూర్భాషాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. న్యాయ శాఖమంత్రి ఎన్.ఎం.డి, ఫారుక్ మాట్లాడుతూ, విద్యా ఉద్యోగాల మరియు ఉపాధి రంగాల్లో దూదేకుల వర్గం ఎంతో వెనుకబడి ఉందని తమ ప్రభుత్వంవారికి ప్రత్యేకమైన సంక్షేమ పథకాలను కేటాయిస్తామని గతంలో కూడా అనేక రకాల



పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని,అన్నారు. ప్రతిఒక్కరూ మహిళలతో సహా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే ఆర్థిక స్వలంబన చేకూరి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. మాజీ శాసనమండలి చైర్మన్,రాష్ట్ర మైనార్టీ సలహాదారు ఎం.ఏ,షరీఫ్ మాట్లాడుతూ,ముస్లిం మైనార్టీల కొరకు తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందించెందుకు గాను ఇప్పటికే ప్రణాళికలను సిద్ధంచేయడం జరిగిందన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా యువతీ యువకులకు ఉపాధి




అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్ స్కీం లను కూడా ప్రవేశపెట్టనుందన్నారు. అనంతరం, జె.కె.సి.టి,చైర్మన్ జమాల్ ఖాన్,మాట్లాడుతూ మనమందరంఓకే తల్లిబిడ్డలం కలిసిఉండాలని వర్గవిభేదాలు ఇస్లాంధర్మాన్ని కాపాడాలని,సోదర భావంతో ప్రతిఒక్కరు జీవనం కొనసాగిస్తే అందరికీ మేలు జరుగుతుందన్నారు. అందరూ మతసామరస్యాన్ని కలిగి ఉండాలని,పరమత సహనం పరస్పర సహకారంతోనే ప్రేమతోనే ఎదుటివారిని జయిస్తామని ఈ సందర్భంగా నూర్ భాషాలకు విన్నవించారు. ఈకార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు,నాగులుమీరా,నూర్ భాషా, రాష్ట్ర సంఘం అధ్యక్షులు పీర్ మొహమ్మద్,రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు డి మస్తానమ్మ, టి.డి.పి,నూరు భాష ముస్లిం సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ సుభాన్,ఉమర్ ముక్తార్, బాజీ, జె.కె.సి.టి, ట్రస్ట్ సభ్యులు రాచూరి చంద్రశేఖర్, జావేద్,విక్కి రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి వచ్చిన దూదేకుల నూర్ భాషా సంఘ నాయకులు తదితరులు హాజరైనారు.

## ఈపొద్దు ఓడిపోయావు కధాని నీజెండా..!నీ చెయ్యి వీడిసేదిలే....

### ఏదైతే అదిఅయ్యింది...!
### నీపార్టీని..!నిన్ను వదిలేదిలే...
### ఈవిషయంలోఅస్సలుతగ్గేది లే...
### ఎంతకాలమైనా నీతోనే!మా ప్రయాణం....
### వర రామచంద్రాపురంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు...



వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ): జీవితాంతం నీకోసం,వై.ఎస్.ఆర్,పార్టీ కోసం నీ అడుగులో అడుగేసి నడుస్తామని, నిన్ను మళ్ళీ ముఖ్యమంత్రి పీఠం పై చూడాలని వై.ఎస్.ఆర్.పార్టీ




కన్వీనర్,మాది రెడ్డి సత్తిబాబు,సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, స్పష్టం చేశారు.శనివారం వైస్ ఏం.పి.పి.ముత్యాల భవాని స్వగృహంలో వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి,పుట్టినరోజు వేడుకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,పార్టీ సీనియర్ నాయుకులు మాచర్ల.గంగయ్య, మండల వైస్.ఏం.పి.పి,ముత్యాల భవాని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు.మండల సచివాలయాల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, మాట్లాడుతూ!జగన్ శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రిగా పేదలకు అనేక సంక్షేమ పథకాలుఇంటివద్దకే అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే నని,చెప్పారు.ఇపుడు ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానని రాష్ట్ర ప్రజలను మోసం చేసారని ఆయన





విమర్శించారు. మాధిరెడ్డి సత్తిబాబు,మాచర్ల గంగయ్య,మాట్లాడుతూ దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన



కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని వారన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యాల గౌతమ్, ముత్యాల శ్రీధర్,సుమన్,కోట్ల శ్రీను,మాజీ సర్పంచ్ సోడి కృష్ణ, ముంజపు రాము,వడ్డాణపు రాజారావు,చీమల కాంతారావు,మాచర్ల వెంగళరావు, నల్లారపు లక్ష్మణ్,చిరంజీవి, ముత్యాల సాయి,సున్నం రాజు, మామిడి బాలాజీ, బొర్రా రాంబాబు,అంబేద్కర్ యూత్ సభ్యులు మాడి ముత్యాలరావు, యన్ అశోక్,రేవు బాలు, రెడ్డిమాళ్ళ శ్రీను,పోసి,నల్లారపు పోసి,తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం

### ఆకట్టుకున్న విద్యార్థుల గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన.
### యాజమాన్యం విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు.
### గణితశాస్త్రం మానవాళికి ఉపయోగపడుతున్న విధానం గురించి వివరించిన ప్రిన్సిపాల్ వెంకటరత్నం.



దమ్మపేట ప్రతినిధి దొడ్డా వినోద్ **(నేటి శుభోదయ):** స్థానిక మండల కేంద్రంలో గల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న నిర్వహించే జాతీయ గణిత దినోత్సవం సంప్రదాయాన్ని కొనసాగించారు, ఈ సందర్భంగా స్కూల్లో ఎల్కేజీ చదివే పిల్లల నుండి 9వ తరగతి పిల్లల వరకు గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లి దండ్రులు మాట్లాడుతూ మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ డిసెంబర్ 22 వ తేదీని జాతీయ గణిత దినోత్సవం సంవత్సరంగా జరుపుకుకోవాలని ప్రకటించినప్పటి నుండి భారతదేశం యొక్క జాతీయ గణిత దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీలు మరియు విశ్వవిద్యాలయాలలో జరుపుకుంటున్నారని, 2017 వ సం. లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, చిత్తూరు జిల్లా, కుప్పంలో



రామానుజన్ మఠం పార్కును ప్రారంభించారు అని, ముఖ్యముగా 32 సం.లు మాత్రమే జీవించి ప్రపంచం గర్వించదగ్గ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించారు అని, మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ లాంటి విషయాలపై రామానుజన్ పరిశోధనలు చేశారు అని, 1913 వ సం.లో రామానుజన్ కనుగొన్న 120 పరిశోధన సిద్ధాంతాలను ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డాక్టర్ వాకర్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ పంపారు అని, పరిశోధన ఫలితాలను చూసి రామానుజన్ ను కేంబ్రిడ్జి యూనివర్సిటీకి ఆహ్వానించారు. 1914 వ సం.లో లండన్‌కు వెళ్లిన రామానుజన్ అక్కడ నిరంతరం గణితంపై పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు అని. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగా రామానుజన్ గుర్తింపు పొందారు అని, రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి అని, కొన్ని గణిత సిద్ధాంతాలను కనుగొన్నారు అని, 1729 నంబర్ మామూలు సంఖ్య కాదని రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేర్వేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నిటికంటే చిన్నదని రామానుజన్ వివరించారు అని. గణిత శాస్త్రం అభివృద్ధి, మానవాళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు, "0" కి ఉన్న విలువ ని, పై విలువ 22/7 గురించి వివరణ ఇచ్చారు, ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటరత్నం, కరస్పాండెంట్ ఎం. రామకృష్ణ, గణితశాస్త్రం ఉపాధ్యాయుడు శరత్, అశ్వారావుపేట వికేడివియస్ కాలేజీ లెక్చరర్ లు సాదు కృష్ణ, వెంకన్న బాబు, దమ్మపేట కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ యువజన నాయకులు చామర్తి గోపిశాస్త్రి, గౌడసంఘం పెద్దలు నాయుడు బాబురావు, విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులలో సృజనాత్మకను వెలికితీసే కార్యక్రమం అని మరియు గణితం పై మక్కువను పెంచే కార్యక్రమము నిర్వహించిన గీతాంజలి స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన వారికి దమ్మపేట గ్రామ పెద్దలు దారా మల్లికార్జునరావు ప్రైజ్ మనీ అందించారు, వి కే డి వి ఎస్ అశ్వారావుపేట యాజమాన్యం వారు గణిత వర్కింగ్ మోడల్స్ చేసిన ప్రతి విద్యార్థికి బహుమతిని ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో గీతంజలి స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాని ఉపాధ్యానీలు పాల్గొన్నారు

## సాగర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు గారికి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు సన్మానం..






**(నేటి శుభోదయ):** 21 డిసెంబర్ పల్నాడు జిల్లా వినుకొండ: నరసరావుపేట పట్టణంలోని శనివారం టౌన్ హాల్ నందు జరిగిన నాగార్జునసాగర్ కుడికాల ప్రాజెక్టు చైర్మన్ పులుకూరి కాంతారావు గారి ప్రమాణ స్వీకార మహోత్సవాలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు హాజరై వారిని వైస్ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణి గారిని సన్మానించారు. ప్రాజెక్టు కమిటీ నిర్వాహంలో రైతుల ప్రయోజనాలే పరమావధిగా పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు గారు, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ గారు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గారు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు గారు, టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి గారు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గారు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు గారు, నల్లపాటి రామచంద్ర ప్రసాద్ గారు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు,తదితరులు పాల్గొన్నారు.



## పల్నాడు, గుంటూరు,ప్రకాశం,బాపట్ల జిల్లాల పరిధిలోని నాగార్జునసాగర్ కుడి కాలువ ప్రాజెక్టు నూతన చైర్మన్ గా ఎన్నికైన పలుకూరి



**(నేటి శుభోదయ):** 21 డిసెంబర్ పల్నాడు జిల్లా గురజాల : కాంతారావు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,జిల్లా టిడిపి నేతలు. జూలకంటి బ్రహ్మారెడ్డి కామెంట్స్.. కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమ కోసం ముందుగా నీటి సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. 30 సంవత్సరాలుగా పార్టీ కోసం కృషి చేసిన కాంతారావు గారిని చైర్మన్ గా ఎన్నుకోవడం సంతోషం.. 5 సంవత్సరాలుగా కాలువలో పూడికలు తీయలేని పరిస్థితుల్లో వైసీపీ ప్రభుత్వం ఉంటే,ఈ రోజు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే కాలువలు రిపేర్లు చేయించడం జరిగింది.. రాబోయే రోజుల్లో రైతు సంక్షేమ కోసం కోవపరేటివ్,మార్కెట్ వ్యవస్థలను బలోపేతం చేసే విధంగా ముందుకు వెళ్తాము.. రైతు దీక్షలు పేరుతో వైసీపీ నాయకులు రోడ్లు ఎక్కడం సిగ్గు చేటు.. 5లక్షల కోట్లు అప్పులు చేసి,కేవలం రూ. 7వేల కోట్లు రైతుల కోసం ఉపయోగించకుండా జగన్ రైతులను మోసం చేసాడు.. రైతులకు ఉన్న అన్ని పథకాలను నిర్వీర్యం చేసి రైతాంగాన్ని జగన్ మోసం చేసాడు.. కేవలం బటన్ నొక్కుతున్నాం అంటూ ప్రజల పీకల నొక్కిన ఆనాటి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పి క్రికెట్ టీం కి పరితం చేశారు..

### యరపతినేని కామెంట్స్..

నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు ఏక గ్రీవంగా జరిగాయి.. గత 5 సంవత్సరాలుగా నిర్లక్ష్యం కాబడ్డ సాగునీటి వ్యవస్థ చంద్రబాబు నాయకత్వంలో రైతాంగానికి చివరి భూములకు నీళ్లు అందించి డ్రీంకింగ్ వాటర్ అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగ పడుతుంది.. దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్ట్ ని దీన్ని పూర్తిగా రైతాంగానికి సేవలుగా ఉపయోగించేందుకు అహర్నిశలు కృషి చేస్తాము.. గుంటూరు, ప్రకాశం జిల్లా రైతులకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎంతో ప్రతిష్టాత్మకమైనది గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాగర్ ని ఏమాత్రం పట్టించుకోలేదు రెండు జిల్లాల ప్రజలకు తాగు,సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తాం పల్నాడు గుంటూరు ప్రకాశం బాపట్ల జిల్లాల పరిధిలోని నాగార్జునసాగర్ కుడి కాలువ నూతన చైర్మన్ గా ఎన్నికైన పలుకూరి కాంతారావు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,జిల్లా టిడిపి నేతలు.

### యరపతినేని కామెంట్స్..

నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు ఏక గ్రీవంగా జరిగాయి..గత 5 సంవత్సరాలుగా నిర్లక్ష్యం కాబడ్డ సాగునీటి వ్యవస్థ చంద్రబాబు నాయకత్వంలో రైతాంగానికి చివరి భూముల్లో నీళ్లు అందించి డ్రీంకింగ్ వాటర్ అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగ పడుతుంది.. దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్ట్ ని దీన్ని పూర్తిగా రైతాంగానికి సేవలుగా ఉపయోగించేందుకు అహర్నిశలు కృషి చేస్తాము.. గుంటూరు, ప్రకాశం జిల్లా రైతులకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎంతో ప్రతిష్టాత్మకమైనధి గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాగర్ ని ఏమాత్రం పట్టించుకోలేదు ప్రజలకు తాగు,సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తాం వైసీపీ నేతలు వారి పాలన మొత్తం అరాచకాలపై దృష్టి పెట్టారు పల్నాడు, గుంటూరు, బాపట్ల, ఒంగోలు ఎమ్మెల్యేల సహకారంతో ఈ ఎన్నిక జరిగాయి.. రైతులను కంటికి రెప్పలా కూటమి ప్రభుత్వం కాపాడుతుంది.. రైతుల విషయంలో చంద్రబాబు ఆశయాలు ముందుకు తీసుకువెళ్తాము..

### ప్రాజెక్ట్ చైర్మన్ కాంతారావు కామెంట్స్..

నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ గా నియమించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.. సాగునీటి ప్రాజెక్టు సంబంధించి చుక్క నీరు కూడా వృధాగా పోకుండా చివరి భూముల వరకు నీరు అందించేందుకు కృషి చేస్తాను..

## ఖమ్మం పట్టణంలోని 48వ డివిజన్లో

### గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు !



కొదుమూరి జగన్నాదం , ఖమ్మం**(నేటి శుభోదయ):** స్థానిక 48వ డివిజన్ లోని యం బి గార్డెన్స్ లో గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు అయినటువంటి బిషప్యం జాకోబ్ గారు ఈ కార్యక్రమానికి సంబంధించిన సుమారు 500 మందికి ఒక్కొక్కరికి 3000 రూపాయలు చొప్పున నిత్యవసర సరుకులు దుస్తులను ఖమ్మం నగరంలోని పేద పాస్టర్లకు వీటిని ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మేయర్ నీరజ, డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు సమక్షంలో ఇవ్వటం జరిగింది తదనంతరము క్రైస్తవ సోదరి సోదరీమణులతో క్రిస్మస్ సంబరాలు నిర్వహించడంజరిగింది. అంతకు ముందును కేకులు కట్ చేసి క్రిస్మస్ సోదరులకు అడ్వాన్సుగా కలెక్టర్ గారు శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు, ఎన్ ఎస్ టి పాల్ గారు ఫాస్టర్స్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.




## విద్యార్థి పోరాటాలే సమస్యల పరిష్కార మార్గాలు..

### విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి.

### ఖమ్మం నగరంలో పి డి ఎస్ యు జనరల్ బాడీ సమావేశం.





కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** సమాజం మార్పు కోసం ప్రగశీల విద్యార్థులుగా విద్యార్థులను చైతన్యం చేస్తూ పోరాటాలు ఉదృతం చేయాలని పూర్వ పిడిఎస్యు నాయకులు రాయల రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం



నందు పి డి ఎస్ యు ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో వారు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రారంభించారు. పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కెసిఆర్ ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా జనరల్ యూనివర్సిటీ హామీని జిల్లా నుండి ముగ్గురు మంత్రులు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయనటువంటి ఫీజు రేయంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన కనీసం విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. వసతి గృహ విద్యార్థులు మెస్ చార్జీలు పెంచారు కానీ పాత బకాయిలు విడుదల చేయడంలో జాప్యం ఎందుకు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా బలోపేతంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పే ప్రభుత్వం నేడు విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీసవసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల సమయానికి అనుగుణంగా, విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన టువంటి ప్రభుత్వం నేడు కనీసం ఆ వైపు చర్యలు తీసుకోకపోగా కనీసం విద్యార్థులందరికి ఉచిత బస్ పాసు అమలు చేయకపోవడం వారి వైఖరికి నిదర్శనం అన్నారు.జూనియర్ డిగ్రీ కళాశాలలో డ్రాప్స్ తగ్గించి నాణ్యమైన బోధన అమలు చేయడంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, గత ప్రభుత్వం హామీ ఇచ్చి తప్పుకుంటే కనీసం మీరు ఆ హామీని అమలు చేయకపోవడం సమంజసమేనా? తక్షణమేరంగ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాల ద్వారానే, ప్రభుత్వ మెడలు వంచి సమస్యలు పరిష్కరించుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు వినయ్, శ్రీకాంత్, పృధ్వి, నాయకులు సందీప్, చంద్రశేఖర్, శ్రీను, యశ్వంత్, ప్రసాద్, అశోక్, సాదిక్, వెంకటేష్, త్రివేణి, సమీరా, తదితరులు పాల్గొన్నారు.

## ట్రై కార్ చైర్మన్ ను సన్మానించిన జే.కె.సి.టి, ట్రస్ట్ సభ్యులు....



వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ)డిసెంబర్ 21.: ట్రై కార్ చైర్మన్ బురగం శ్రీనివాసరావును, శనివారం జమాల్ ఖాన్,చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్,ట్రస్ట్ సభ్యులు,బురగంశ్రీనివాసరావును, శాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా,బురగం శ్రీనివాస్ మాట్లాడుతూ,ఏజెన్సీప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న,ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,సుపరిచితులని అన్నారు. సేవాకార్యక్రమాలు చేయడం ఆయుర్వేద వైద్యంతో ఎందరో రోగులకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్నారని వారి సేవలు మండల గుర్తించాలని,ఎందరికో ఆయనఆదర్శంగా నిలుస్తున్నారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబులనేని రామారావుచౌదరి,ముత్యాల శ్రీరామ్, దొంతు మంగేశ్వరరావు,మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు,పొదిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ,జన్మదిన వేడుకలు .....



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం **(నేటి శుభోదయ):** ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 52 వ జన్మదిన సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలంవి వెంకటాయపాలెం గ్రామంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరగింది...ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరం లో భారీ బైక్ ర్యాలీ చేయడం జరిగింది... తలేసేమియా బాధితులకు 100 మంది దాతలు రక్తదానం చేసారు , మాజీ ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ జన్మదిన సందర్భంగా కేక్ ను కట్ చేయడం జరిగింది 300 మందికి అన్నదానం కార్యక్రమము ఘనంగా ఏర్పటు చెయ్యడం జరగింది... కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు లక్కినేని సుధీర్ ,అలస్యం సుధాకర్ మధిర నియోజకవర్గ నాయకులు గణపరుపు మురళి బానోతు రమేష్ , గుగులోత్ ప్రవీణ్ , బానోతు లాల్‌సింగ్, మూడు అశోక్ ,బానోతు వినోద్ ,బోడ శివ, తేజావత్ సౌమిత్ నాయక్ ,బానోతు చంద్రకాంత్, కిరణ్ కుమార్, శోబన్ ,ప్రేమ్ ,కార్తీక్ ,సాయి వివిధ గ్రామాలకు చెందిన అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది



## డాక్టరేట్ అందుకున్న తాతకుంట్ల గ్రామ ప్రముఖులు యన్.టి వెంకటేశ్వరరావు



విస్సన్నపేట:నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, పారిశ్రామిక వేత్త,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,లయన్ జిల్లా అంబాసిడర్ డాక్టర్ ఎన్ టి.వెంకటేశ్వరరావునకు ఢిల్లీలో ఈరోజు సొక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది,ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ వారికి శుభాకాంక్షలతో పాటు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు,మృదు స్వభావి, వినయ విధేయతలకు పెట్టింది పేరుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ నిరాడంబర జీవన శైలి కలిగిన గొప్ప వ్యక్తికి ఈ రోజు డాక్టరేట్ రావటం సంతోషాన్ని ఇస్తుందనీ శేయోభిలాషులు, సన్నిహితులు, అభిమానులు,వారి ద్వారా లబ్ధిపొందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు అర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది యావత్ నియోజకవర్గంలోని ప్రజలకు సంతోషాన్ని కలిగిస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు.అరుదైన ప్రశంసా పత్రాన్ని పొందటం అనేది వారి కీర్తి కి సంబంధించిన అంశంగా,అలాగే వారి నిరంతరం అభివృద్ధి పై చేసిన సక్రమంగా భావిస్తూ ఇలాంటి గౌరవ పురస్కారాలు మరెన్నో అందుకోవాలని కోరుకుంటూ యన్ టి వెంకటేశ్వరరావు లాంటి వారికి లభించిన డాక్టర్ బిరుదుకు సార్థకత కలిగిందని ప్రముఖులు చర్చించుకుంటున్నారు.



## ప్రభుత్వంచే పాలేరు నియోజకవర్గం కేంద్రం కూసుమంచిలో సెమీ క్రిస్మస్ వేడుకలు...



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు మరియు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా... క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ గారు కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్యుల అభివృద్ధి,సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలి

### డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**(నేటి శుభోదయ):** డిసెంబర్:21 కడ్తాల్:కల్వకుర్తి నియోజకవర్గంలో అధికంగా ఉన్న నిరుపేద ఆర్యవైశ్యుల అభివృద్ధి,సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా అధిక నిధులు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని కోరుతూ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్తను కోరినట్లు వెంకటేష్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ ఫలాలను వారికి చేరే విధంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరినట్లు తెలిపారు.నిరుపేదలైన ఆర్యవైశ్యులు గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటివరకు చిన్న,చిన్న కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని గుర్తు చేశారు.వారికి కార్పొరేషన్ ద్వారా ప్రోత్సహించి అత్యధికంగా రుణాలు అందించే విధంగా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆమెను శాలువా,పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించారు.చైర్ పర్సన్ ను కలిసిన వారిలో ఇటిక్యాల మండల పిఎసిఎస్ చైర్మన్ రంగారెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మాణిక్య రెడ్డి లు ఉన్నారు.

## ఘనంగా కార్పోరేటర్ , కమర్తపు మురళి జన్మదిన వేడుకలు



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు,కార్పోరేటర్ , కమర్తపు మురళి పుట్టినరోజు సందర్భంగా ఆల్ డ్రైవర్స్ - జవాన్స్ మరియు డిఆర్ఎఫ్ సిబ్బంది శానిటేషన్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపారు . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్ టియుసి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు , ప్రధాన కార్యదర్శి కె సంగయ్య , ఉపాధ్యక్షులు ఎండి ఫజల్ తదితరులు పాల్గొన్నారు .

## అత్యంత వైభవంగా జగనన్న జన్మదిన వేడుకలు.....



పులిచెర్ల,డిసెంబర్ 22,(నేటి శుభోదయ) :మాజీ ముఖ్యమంత్రి,వై.యస్. ఆర్.పార్టీ అధ్యక్షుడు శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని కల్లూరు నందు ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి



పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం నాయకులు,కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు మరియు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు మరియు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు కల్లూరులో జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగిందని అన్నారు,ఏదైతే జగన్మోహన్ రెడ్డి గారు పేదల తాలూకా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసినటువంటి సందర్భంగా మనమందరం చూశామని, జగన్మోహన్ రెడ్డి గారి లాంటి మంచి నాయకుడిని మనం కోల్పోయాం అనేటువంటి బాధ ఇవాళ ప్రజల్లో ఇప్పటికే మొదలైందని, కచ్చితంగా రాబోయే కాలంలో మళ్లీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని పేర్కొన్నారు, పులిచెర్ల మండల ప్రజల అందరి తరపున జగనన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్నా యకులు వల్లివేడు రాజారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,నాధముని రెడ్డి,సానే నాగరాజ ప్రసాద్, గోవింద రెడ్డి, ముర్వత్ బాషా, రాజశేఖర్ రెడ్డి ,ఎంపీటీసీలు మంజుల మునస్వామి, చంద్ర, సర్పంచులు నాగిరెడ్డి,మునిరత్నం, గిరిధర్ రెడ్డి, దాము, మాజీ ఎంపీటీసీ రామమూర్తి, మాజీ సర్పంచ్లు కాలం,రమణయ్య, నాగిరెడ్డికొత్తకోట వేణుగోపాల్ రెడ్డి, కేశవులు రెడ్డి, నిరంజన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు పాల్గొన్నారు.

## రాగినేడు గ్రామ అధ్యక్షులుగా కొయ్యడ రమేష్



( నేటి శుభోదయ)పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :21 పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్)సమావేశం తాపీ మేస్త్రీలు సెంట్రింగ్ మేస్త్రీలు శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలంలో నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ కమిటీలతోటే సంఘం బలోపేతం జరుగుతుందన్నారు.కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకోవాలన్నారు వెల్ఫేర్ బోర్డు నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి కార్మికునికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. తద్వారా నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా కొయ్యడ రమేష్, ఉపాధ్యక్షులుగా యలగం సాది, దండవేణి మల్లేష్, జాయింట్ సెక్రటరీగా గుండ సంజీవ్, జనరల్ సెక్రెటరీ బూస శ్రీనివాస్, క్యాషియర్ బుస నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా చిలకలపల్లి రవీందర్,ఈదునూరి విష్ణు, గట్టు రాములు, తోనూరి చందు, తోనూరి సురేష్, నియమింపబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి విజయ్, నగునూరి సంపత్, మాజీ సర్పంచ్ నాగపురి తిరుపతి లీలావతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కుక్క మల్లేష్, ఉపాధ్యక్షులు కృదాసి శ్రీనివాస్,ఆవునూరి సతీష్,కొండ బత్తుల సతీష్, పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 5000 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### ఆర్జీ3 ఐ ఎన్ టి యు సి ఇంచార్జ్ శంకర్ యాదవ్



( నేటి శుభోదయం)పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి:21:- ఆర్ జి త్రీ పరిధిలోని ఐ ఎన్ టి యు సి ఆఫీసులో ఆర్జీ3 ఇంచార్జి ఉడుత శంకర్ యాదవ్, మహిళా ఇన్చార్జ్ శ్రీమతి రెడ్డి,, జిల్లా జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, బ్రాంచ్ సెక్రెటరీ మల్లూరి మల్లారెడ్డి, ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.సింగరేణిలోగత ప్రభుత్వం కాంటాక్ట్ కార్మికుల మొత్తానికే లేరని కాంట్రాక్టు కార్మికులను మోసం చేయడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ 5000 రూపాయలు ఇవ్వడం జరిగిందని, జీతభత్యాలు కూడా కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ రానున్న నాలుగైదు నెలల్లో జీతాలు పెంచడం జరుగుతుందని చెప్పడం జరిగింది అన్నారు. దీని గమనించిన ఇతర యూనియన్ల పార్టీలు మా ఉనికి ఏడ పోతుంది ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ జీతాలు పెంచుతారని అని తెలుసుకొని ఉనికి కోసమే కాంట్రాక్ట్ కార్మికులను నిరసన కార్యక్రమాన్ని తీసుకెళ్లడం చేస్తున్నారు ఎలాగైనా జీతాలు పెరుగుతాయి అని తెలిసి కాంట్రాక్టు కార్మికులను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జీతం రానున్న ఐదు నెలల్లో పెరుగుతాయని కార్మికులకు కచ్చితంగా తెలియజేస్తున్నాం,అలాగే కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వంపై కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీన్ని ఐ ఎన్ టి యు సి యూనియన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.. కాంట్రాక్టు కార్మికులు మాత్రం ఈరోజు వరకు 70% శాతం మంది ఇదివరకే కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉంటామని ఐ ఎన్ టి యు సి లో ఏ పనైనా అవుతాయని కార్మికులు జాయిన్ అవ్వడం జరిగింది..ఇతర యూనియన్లకు సంబంధించిన నాయకుడు నేను జీతాలు పెంచుతానని కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ కార్మికులను మోసం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో. ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ పంచాల కృష్ణమూర్తి, .ఓసి2 సెక్రెటరీ రథం రాజేశం, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పులి శ్రీనివాస్, ఓసి1 ఇంచార్జ్ దాసరి శ్రీకాంత్, దుర్గం శంకర్, బానేష్, నవీన్, సతీష్, గొర్రె మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు




పాలూరి వి.ఎ.వరప్రసాద్ శేరిలింగంపల్లి **(నేటి శుభోదయ):** డిసెంబర్ 21.2024. శేరిలింగంపల్లి సర్కిల్-20 పరిధిలోని ఆక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఏకంగా సీజ్ మంత్రం పాటిస్తున్నారు.



శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్నగర్లో పోలీసు బందోబస్త్ నడుమ ఏకంగా 10 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఇప్పటికే గత శనివారం 6 భవనాలను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా గుర్తించి సమస్యలు తలెత్తకుండా నోటీసులు జారీ చేసి సీజ్ చేస్తున్నట్లు టౌన్ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణాలకు



పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతులు ఉన్నంత వరకు నిర్మాణాలు చేయాలని, అదనపు అంతస్తులు చేపట్టిన ఇదే తంతు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్, చైన్మెన్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# షా మాటల వెనుక మతోన్మాధ కుట్ర

### రాజ్యాంగాన్ని మార్చేయత్నంలోనే బీజేపీ : బాగం

### సిపిఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా మాటాల వెనుక మతోన్మాధ కుట్ర దాగి వున్నదని రాజ్యాంగ నిర్మాతను అందుకే అవమానించారని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చేకుట్రకు బీజేపీ కుట్రలో భాగంగానే ఈ తంతు జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంట్లో అంబేద్కర్ను నిందిస్తూ అమిత్ షా మాట్లాడిన మాటలను నిరసిస్తూ సి.పి.ఐ ఆధ్వర్యంలో శనివారం అమిత్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సి.పి.ఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి స్థానిక బైపాస్ రోడ్ లో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలని, బీజేపీ మతోన్మాదం నశించాలని నినదించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ బీజేపీ మొదటి నుంచి భారత రాజ్యాంగాన్ని మార్పు చేయాలని ప్రయత్నిస్తున్నదని అందులో బాగంగానే భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఏనాడు గౌరవించని ఆర్.ఎస్.ఎస్., బీజేపీ ఇప్పుడు ఏకంగా రాజ్యాంగాన్ని మార్చడం నియంత పాలనవైపు అడుగులేస్తుందన్నారు. జమిలీ ఎన్నికల ప్రతిపాదన, షా మాటలు బీజేపీ ధోరణికి అద్దంపడుతున్నాయన్నారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి శాశ్వతంగా భారతదేశాన్ని పరిపాలించాలన్న ఆలోచనలో బీజేపి ఉన్నదని బీజేపి ఆటలు సాగనివ్వబోమని హేమంతరావు హెచ్చరించారు. హెూం మంత్రి ఆమీత్ కు కేంద్ర మంత్రి వర్గంలో కొనసాగే నైతిక హక్కులేదన్నారు. జమిలీ ఎన్నికలు ఈ దేశ సార్వభౌమత్వానికి ప్రజా స్వామ్యానికి అతి పెద్ద ముప్పుగా పరిణమించనున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే దేశ ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి మెజార్టీ, మైనార్టీ మతాల ప్రాతి పదికన రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపి ప్రయత్నిస్తుందని ఒకసారి రాముడు, మరోసారి మతం ఇలా ఏదో ఒక వాదాన్ని ముందుకు తెచ్చి లబ్ది పొందుతుందన్నారు. అమిత్ ను సమర్థిస్తున్న ప్రధాని మోడీ కూడా రాజ్యాంగ ద్రోహిగానే పరిగణించవలసి వస్తుందని హేమంతరావు తెలిపారు. సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సి. హెచ్. సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మిదికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకలశ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఎస్.కె. సైదా, యడ్లపల్లి శంకరయ్య, శివ, సురేందర్, మల్లిఖార్జున్, రాకేస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ గణిత-శాస్త్ర దినోత్సవము

పాలూరి వి.ఎ.వరప్రసాద్ శేరిలింగంపల్లి **(నేటి శుభోదయ):** డిసెంబర్ 21.2024.: కొండాపూర్ డివిజన్ పరిధిలో గల మాదాపూర్ జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు గణితశాస్త్ర దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర ఆచార్యులు పి . చిరంజీవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయులు సున్నాను, దశాంశ పద్ధతిని ప్రపంచం గణితానికి అందించి గణిత



విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వేగం పుంజుకోవడానికి కారకులైనారు. ఆధునిక గణిత శాస్త్రవేత్తలు గణితంలో అనేక గ్రంధాలు రచించి గణితశాస్త్రనికి విశేషమైన సేవలు అందించారు. ఆధునిక గణితశాస్త్రవేత్తలలో శ్రీనివాస రామానుజన్ ప్రముఖులు. ఆయన చిన్న వయసులోనే



ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించేవారు. జి.ఎస్. కార్ రచించిన 'సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ మాథమెటిక్స్' అనే పుస్తకములోని ఆల్ జీబ్రా, అనలిటికల్ జామెట్రీకి చెందిన క్లిష్టమైన అనేక సిద్ధాంతాలను ఎవరి సహాయము లేకుండానే రామానుజన్ నేర్చుకున్నారు. బెర్నౌలి సంఖ్యలు, ఆయిలర్ స్థిరాంకము, ఎలిప్టిక్ ఇంటెగ్రల్స్, అనంత లబ్ధాలు, అనంత శ్రేణులపై రామానుజన్ చేసిన పరిశోధనల వల్ల జి. హెచ్. హార్డీ ఆయనను కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. హార్డీ, రామానుజన్ కలిసి నిరూపించున సిద్ధాంతాలు బహుళ ప్రాచుర్యాన్ని పొందాయి. ఇందుకుగాను శ్రీనివాస రామానుజన్ 'ఫెలో ఆఫ్ ట్రినిటీ కాలేజీ'గా ఎన్నికైన తొలి భారతీయునిగా, 'ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ'గా ఎన్నికైన రెండవ భారతీయునిగా గౌరవం పొందారు. రామానుజన్ భారతదేశానికి తిరిగి వచ్చాక ఈయన జీవిత చరమాంకంలో 'మాక్ తీటా ప్రమేయాల' మీద పరిశోధనలు చేశారు. ఆ పరిశోధనలు ఈనాటి స్ట్రింగ్ సిద్ధాంత సంబంధిత విషయాలపై మెరుగైన అవగాహనకు ఉపయోగ పడుతున్నవి. వీరి జీవితాన్ని ఆధారంగా చేసుకొని ఒక చలనచిత్రం నిర్మింపబడినది. ఆయన జీవితచరిత్ర 'ద మ్యాన్ హు న్యూ ఇన్ఫినిటీ' అనేక భాషలలో తర్జుమా అయింది. తెలుగులో ఆ పుస్తకాన్ని పి.వి. అరుణాచలం 'అనంతం తెలిసిన వ్యక్తి' అనే పేరుతో తర్జుమా చేశారు. శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను గుర్తించి భారతప్రభుత్వం ఆయన గౌరవార్థం ఆయన జన్మదినమైన డిసెంబరు 22 ను 2012 నుండి జాతీయ గణితశాస్త్ర దినోత్సవముగా ప్రకటించి అమలు చేయుచున్నారు అని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది. గణితశాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగంలోను ముందంజ వేయలేదు. గణితం మన దైనందిన సమస్యల పరిష్కారంతో పాటు శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, వైద్య, సైబర్ భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సి, ఇంజనీరింగ్, వ్యాపార రంగాలలో మరియు సామాజిక స్థితిగతులను గుర్తించి లెక్కవేయడం ఇలా బహుముఖ రంగాలలో ఉపయోగపడుతూ ఉంది. నేటి విద్యార్థులు రామానుజం జీవితాన్ని ఆదర్శంగా తీసికొని గణితశాస్త్రంలో రాణించాలి అని కోరారు. గణితశాస్త్రంలో ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి అని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వినియోగం, సోషల్ మీడియా) దూరంగా ఉంటూ విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, అధ్యాపకులు నరోత్తమ రెడ్డి, సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, అనిల్ కుమార్, మహేందర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు (ఫార్మర్ డిప్యూటీ రిజిస్ట్రార్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ) తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి




## ఎస్సి ఎస్టీ కేసు పెట్టాలి మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి

## సిపిఐ రామకృష్ణ డిమాండ్

పాలూరి వి.ఎ.వరప్రసాద్ శేరిలింగంపల్లి **(నేటి శుభోదయ):** డిసెంబర్ 21.2024.: రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని సిపిఐ డిహెచ్పిఎస్ ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు అమిత్ షా ఖబడ్దార్ సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. కే వెంకటస్వామి. సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్. కే సుధాకర్. కే ఖాసీం. ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్. కే శివకుమార్. వరలక్ష్మి మహిళా సమైక్య గోపి ప్రజానాట్యమండలి. బి నారాయణ. చక్రవర్తి కి నితీష్.

## పోశంవారిపల్లెలో ఘనంగా జననేత జన్మదిన వేడుకలు




పులివెర్ల,డిసెంబర్22,(నేటి శుభోదయ) :వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్రె డ్డి గారి జన్మదినం సందర్భంగా మండలంలోని పోశంవారిపల్లె గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామస్తులందరూ కూడి జగనన్న అన్న పేరిట కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు,పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి జననేత జన్మదిన సంబరాలు చేసుకున్నారు. హ్యాపీ బర్తడే జగన్ మామయ్య అంటూ పిల్లలందరూ పిల్లలు కేరింతలు చేస్తూ ఆనందం పొందారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి 100 ఏళ్ళు ఆయురారోగ్యాలతో,సుఖంగా,సంతోషంగా ఉండాలని గ్రామస్తులందరూ ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో పోశంవారివారి పల్లె గ్రామస్తులు, పెద్దలు, యువకులు,పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చూసిందంతా బంగారమే అని మోసపోయిన పోతునూరు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మహేష్

బంగారం అని మోసపోయిన పోతునూరు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మహేష్.



**(నేటి శుభోదయ):** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పోతునూరు గ్రామానికి చెందిన పొందెల మహేష్ కు గుర్తు తెలియని రమేష్ అనే వ్యక్తి ఫోన్ చేసి కేరళలోని మైసూర్ లో జెసిబి డ్రైవర్ గా పనిచేస్తున్నానని నమ్మించి జెసిబి తవ్వకాలలో తనకి ఒక కుండ దొరికిందని దానిలో బంగారం ఉందని దాని బరువు మూడు కిలోలు ఉంటుందని, నమ్మించి అట్టి బంగారాన్ని తక్కువ ధరకే ఇస్తానని నమ్మ పలికి, కావాలంటే పరీక్షించుకోవచ్చని చెప్పి, ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా మదనపల్లికి రమణడంతో, అది నమ్మిన మహేష్ అక్కడికి వెళ్లి ఆ బంగారం లోని ఒక గ్రామ్ బంగారం తీసుకుని షాప్ కు వెళ్లి టెస్ట్ చేయించగా ఇది నిజమైన బంగారంగా తేలింది. మిగిలిన మూడు కిలోల బంగారం 9 లక్షలకు ధర చేయగా మహేష్ తన దగ్గర ఏడు లక్షలు మాత్రమే ఉన్నా యని చెప్పడంతో, దీనిని అదును చేసుకొని సరేనని ఏడు లక్షల రూపాయలను బెంగళూరు దగ్గర సిద్ధలాపూర్ జిల్లా పూమా మార్కెట్ దగ్గరకు తీసుకురావాలని మహేష్ తో తెలపగా. మహేష్ అతని మేనల్లుడు రంజిత్ తో కలిసి బెంగళూరు వెళ్లి ఏడు లక్షల రూపాయలు రమేష్ కు అతనితోపాటు ఉన్న ఇద్దరు వ్యక్తులకు ఇచ్చి అట్టి బంగారమును తీసుకొని ఇంటికి వచ్చి టెస్ట్ చేసి చూడగా బంగారం నకిలీ అని తేలింది. ఇట్టి విషయమై మహేష్ సిరికొండ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా సిరికొండ ఎస్సై ఎల్ రామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



### మిస్సింగ్ ఐన మొబైల్ ఫోన్స్ ను రికవరీ చేసినా

## తలకొండపల్లి పోలీస్ శాఖ

**సీఈఐఆర్ పోర్టల్‌తో ఆరు ఫోన్లు రికవరీ**

**తలకొండపల్లి ఎస్ ఐ. ఏ.శ్రీకాంత్**




తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకి అందజేశారు. తలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీకాంత్ గారి వివరాల ప్రకారం.. తలకొండపల్లి కి చెందిన వెంకటమ్మ , అంతారం గ్రామానికి చెందిన కి మార్కండేయ, మిగతా నలుగురు కొద్దిరోజుల క్రితం సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోగొట్టుకున్న ఫోన్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా స్వాధీనం చేసుకుని బాధితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సెల్ ఫోన్లును అందజేశారు. మొబైల్ ఫోన్లు దొంగతనానికి గురైనా పోగొట్టుకున్నా వెంటనే పోలీస్ స్టేషన్లకు వెళ్లి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండల ప్రజలు అపరిచితుల నుంచి సెకండ్‌హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు పూర్తి జాగ్రత్తలు పాటించాలని, అనుమానం ఉంటే డయల్ 100 కు ఫిర్యాదు చేయాలని కోరారు.దూర ప్రాంతాల్లో ఉన్న ఫోన్లతో పాటు అతి విలువైన ఫోన్లు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ జాషువా ను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు.

## ఇకపై రాష్ట్రంలో ఎలాంటి బెనిఫిట్ షో లు ఉండవు



తెలంగాణ : 'పుష్ప2: ది రూల్' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని స్పష్టం చేశారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదని వెల్లడించారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపు


న్యూఢిల్లీ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 24న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. 'బాబా సాహెబ్ అంబేద్కర్ సమ్మన్ మార్చ్' పేరుతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్ వెల్లడించారు. ఈ నెల 24వ తేదీ (మంగళవారం)న అన్ని జిల్లాల్లో ఈ నిరసనలు జరుగుతాయని, ఈ నిరసనల్లో అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన అన్ని పార్టీ నేతలకు సర్క్యులర్ పంపినట్లు ఆయన తెలిపారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జిల్లా మెజిస్ట్రేట్‌లకు మెమోరాండం సమర్పించే వరకు ఈ మార్చ్ కొనసాగుతుందని వేణుగోపాల్ తెలిపారు. కాగా, మరోవైపు షా వ్యాఖ్యలపై అఖిలపక్ష పార్లమెంటు సభ్యులు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సభ్యులు తమ నియోజకవర్గాల్లో డిసెంబర్ 22, 23 తేదీల్లో మీడియా సమావేశాల్ని నిర్వహించబోతున్నారని వేణుగోపాల్ పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యాంగం 75 పూర్తైన సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడుతూ.. 'అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయింది. అంబేద్కర్ అంబేద్కర్.. అని పదేపదే జపం చేసే బదులు.. భగవంతుని పేరుని తలచుకుంటే స్వర్గంలో స్థానం సంపాదిస్తారు' అని కాంగ్రెస్ నేతల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దీంతో అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, ఆయన పదవికి రాజీనామా చేయాలని ఇండియా బ్లాక్ నేతలు డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశాలు నిన్నటితో (డిసెంబర్ 20) ముగిసినప్పటికీ.. అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, ఇతర పార్టీలు నిరసనలు చేస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సమ్మన్ మార్చ్‌నకి పిలుపునిచ్చింది.

# కుదుపు రేపే నిర్ణయం




భారత క్రికెట్ రంగంలో బుధవారం ఉరుము లేని పిడుగు పడింది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా భారత జట్టు అయిదు టెస్టులు ఆడుతుండగా సిరీస్ మధ్యలోనే అగ్రశ్రేణి భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించడం అనేకమందిని ఆశ్చర్యపరిచింది. ఆస్ట్రేలియాలో బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని మూడో టెస్ట్‌తో పాటు అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ సైతం ముగిసింది. సంచలనం రేపిన ఈ వార్త పలు అనుమానాలు, ఊహాగానాలకు కూడా తెర తీసింది. తాజాగా పెర్త్, బ్రిస్బేన్ మ్యాచ్‌లలో తుది జట్టులో స్థానం దక్కకపోవడంతో అశ్విన్ స్వచ్ఛందంగా ఆట నుంచి రిటైర్ అవుతున్నట్టు ప్రకటించారు. 'సిరీస్‌లో ఇప్పుడు నా అవసరం లేనట్టయితే, ఆటకు గుడ్‌బై చెప్పేస్తాను' అంటూ రిటైర్మెంట్‌కు ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మకు ఆయన తేల్చిచెప్పేశారు. 'ఆడే సత్తా నాలో ఇంకా మిగిలే ఉంది. బహుశా, (ఐపీఎల్ లాంటి) క్లబ్%-%స్థాయి క్రికెట్‌లో దాన్ని చూపుతాను. భారత జట్టు తరఫున ఆడడం మాత్రం ఇదే ఆఖరి రోజు' అన్న అశ్విన్ ప్రకటన క్రికెట్ అభిమానులు జీర్ణించుకోలేని విషయమే. మొత్తం 106 టెస్టుల్లో 537 వికెట్లు సాధించిన అశ్విన్ అత్యధిక వికెట్లు పడగొట్టిన రెండో భారత క్రికెటర్. 132 మ్యాచ్‌లలో 619 వికెట్లు సాధించిన నిన్నటి తరం అగ్రశ్రేణి స్పిన్నర్ అనిల్ కుంబ్లే తరువాత అలా ద్వితీయ స్థానంలో నిలిచారు అశ్విన్. బంతితోనే కాదు... బ్యాట్‌తోనూ అరడజను శతకాలు, 14 అర్ధ శతకాలతో 3,503 పరుగులు సాధించిన ఘనత ఆయనది. ఇంకా చెప్పాలంటే, గత 14 ఏళ్ళ పైచిలుకు కాలంలో స్వదేశంలో భారత జట్టు తిరుగులేని శక్తిగా ఎదగడం వెనుక ఈ తమిళ తంబి కీలక పాత్రధారి. ఈ ఏడాది బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఆయన ఏకంగా 11వ సారి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికై, ప్రపంచ రికార్డును సమం చేశారు. బరిలో ఓర్పు, బంతి విసరడంలో నేర్పు, ప్రత్యర్థిని బోల్తా కొట్టించడంలో నైపుణ్యం ఉన్న తెలివైన ఆటగాడాయన. అందుకే, ఆటలో ఈ అగ్రశ్రేణి ఆఫ్ స్పిన్నర్ చూపే ప్రతిభకు ప్రేక్షకులు జేజేలు పలికారు. ప్రస్తుత భారత జట్టు బౌలర్లలో ప్రత్యేకంగా నిలిచారు. ఏ క్రికెటరైనా విదేశాల్లో కాకుండా సొంతగడ్డపై ఆటకు స్వస్తి పలకాలనుకుంటారు. అది సర్వసాధారణం. ఎందుకంటే, స్వదేశంలో సొంత క్రీడాభిమానుల జయజయ ధ్వానాల మధ్య ఘనంగా వీడ్కోలు పలకవచ్చని భావిస్తారు. కానీ, అశ్విన్ అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరించారు. దానికి కారణాలు లేకపోలేదు. ఆడే సత్తా ఉన్న ఏ క్రీడాకారుడైనా బరిలో ఉండాలనుకుంటాడే తప్ప, అవకాశం కోసం నిరీక్షిస్తూ బెంచ్ మీద కూర్చొనే జాబితాలో చేరాలనుకోడు. అది ఎవరికైనా బాధాకరమే. అలాంటిది... టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఆరు టెస్ట్ సెంచరీలు, 500కు పైగా వికెట్లు తీసుకొన్న ఏకైక క్రికెటర్‌కు తరచూ అలాంటి అనుభవం ఎదురైతే? అది మరింత బాధ కలిగిస్తుంది. 38 ఏళ్ళ వయసులో, కెరీర్‌లో కాలం కరిగిపోతున్న వేళ... అశ్విన్‌కు అది అవమానమూ అనిపించింది. భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా సిరీస్‌లో మధ్యలో ఆయన హఠాత్తుగా తన రిటైర్మెంట్ ప్రకటించారనుకోవాలి. సరిగ్గా పదేళ్ళ క్రితం 2014 డిసెంబర్‌లో మరో అగ్రశ్రేణి భారత క్రికెటర్ ధోనీ సైతం ఇలాగే ఆటకు అల్విదా చెప్పారు. ఈ వాస్తవ పరిణామాలన్నీ గమనిస్తూ, క్షేత్రస్థాయి అంశాలను గమనంలోకి తీసుకున్న వారికి మాత్రం అశ్విన్ నిర్ణయం మరీ దిగ్భ్రాంతికరంగా తోచదు. అదే సమయంలో జీవితంలో, ఆటలో అత్యంత కఠినమైన ఈ నిర్ణయం తీసుకుంటున్నప్పుడు కూడా విమర్శల జోలికి పోకుండా, పక్కా జెంటిల్మన్‌గానే వ్యవహరిస్తూ అశ్విన్ తన నిర్ణయాన్ని ప్రకటించడం చెప్పుకోదగ్గ విషయం. ఆస్ట్రేలియా సిరీస్‌లోని తొలి మూడు టెస్టుల్లో అడిలైడ్‌లోని రెండో టెస్ట్‌లో మాత్రమే అశ్విన్‌కు జట్టులో స్థానం దక్కింది. ప్రతిభావంతుడైన పాతికేళ్ళ వాషింగ్టన్ సుందర్ అంతకంతకూ ముందు కొస్తూ, అశ్విన్‌ను పక్కకు జరిపి జట్టులో చోటు సంపాదించుకుంటూ పోతున్నారు. ఫలితంగా అశ్విన్ హుందాగానే పక్కకు తప్పుకున్నారు. వికెట్లు పడగొట్టడంలో పేరున్న ఈ స్పిన్నర్ నిర్ణయం 'వ్యక్తిగతం' అని రోహిత్ శర్మ చెప్పారు కానీ రిటైర్మెంట్ ప్రకటన అనంతరం విలేఖరుల ప్రశ్నలు వద్దని అశ్విన్ సున్నితంగానే తప్పుకోవడంతో కంటికి కనిపించని కథలున్నాయనే వాదనకు బలం చేకూరింది. అయితే, అశ్విన్ ఆది నుంచి జట్టు సమష్టి ప్రయోజనాలకై ఆడినవారే. అనేక సందర్భాల్లో సెలెక్టర్ల బంతాటలో వైట్ బాల్ గేమ్స్‌లో స్థానం దక్కించుకోకున్నా, పట్టుదలతో ఆడుతూ తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పటికీ కనీసం మరో రెండేళ్ళ పాటు అంతర్జాతీయ స్థాయిలో ఆడగల సత్తా ఆయనకుంది. అయినా పక్కకు తప్పుకున్నారు. గతంలో ధోనీ ఆస్ట్రేలియాతోనే మెల్ బోర్న్ టెస్ట్‌లో హుందాగా టెస్ట్ క్రికెట్ నుంచి పక్కకు తప్పుకొని, యువకులకు దోవ ఇచ్చారు. కార ణాలేమైనా, అశ్విన్ ప్రస్తుతానికి పెదవి విప్పి పెద్దగా చెప్పకుండానే పదవీ విరమణ ప్రకటించారు. పేరు ప్రతిష్ఠలు, డబ్బు అన్నీ కెరీర్‌లో భాగమైన ఆటగాళ్ళు వాటన్నిటినీ వదులుకొని, రిటైరవుతున్నట్టు చెప్పడం నిజానికి ఎప్పుడూ కష్టమే. అశ్విన్ కూడా అందుకు మినహాయింపేమీ కాదు. కాకుంటే, పైకి గంభీరంగా కనిపిస్తూ భావోద్వేగాల్ని ప్రదర్శించకపోవడం విశేషం. అశ్విన్ వ్యక్తిగతం మాటెలా ఉన్నా, ఆయన నిష్క్రమణతో భారత క్రికెట్ ఇప్పుడో చిత్రమైన సంధి దశలో నిలిచింది. బహుశా, ఈ ప్రతిభావంతుడి తాజా నిర్ణయంతో ఒకప్పటి ఫామ్ కోల్పోయి, తడబడుతున్న రోహిత్ శర్మ, కోహ్లీలు సైతం ఆత్మపరిశీలనలో పడాల్సి రావచ్చు. ఎంతైనా ఆర్ట్ ఆఫ్ 'లీవింగ్' కూడా ఆర్ట్ ఆఫ్ 'లివింగ్'లో భాగమే కదా! వెరసి, అశ్విన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం అన్వేషణతో పాటు ఆయన నిష్క్రమణకు దారి తీసిన పరిస్థితులపై చర్చ చాలాకాలం కొనసాగడం ఖాయం.

# ఇదేనా అంబేడ్కర్ వారసత్వం!



అనుకున్నట్టే పార్లమెంటు శీతాకాల సమావేశాలు పరస్పర వాగ్యుద్ధాలతో మొదలై ఘర్షణలతో ముగిశాయి. పార్లమెంటు ముఖద్వారం వద్ద అధికార, విపక్ష సభ్యులు ఒకరినొకరు తోసుకోవటం, ఒకరిద్దరు గాయడటం, పోలీసు కేసుల వరకూ పోవటం వంటి పరిణామాలు అందరికీ దిగ్భ్రాంతి కలిగించాయి. తమ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లు గాయపడ్డారని బీజేపీ అంటున్నది. కాదు... వారే తమను పార్లమెంటులోకి వెళ్లకుండా అడ్డగించారని, ఆ తోపులాటలో కిందపడ్డారని కాంగ్రెస్ చెబుతున్నది. వారు అడ్డగించటం వల్ల తమ నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కూడా గాయపడ్డారని, ముగ్గురు బీజేపీ ఎంపీలు రాహుల్ గాంధీపై భౌతికదాడికి పాల్పడ్డారని వివరి స్తున్నది. రెండు వర్గాలూ అటు స్పీకర్‌కూ, ఇటు పోలీసులకూ ఫిర్యాదులు చేసుకున్నాయి. నాగాలాండ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన బీజేపీ సభ్యురాలు కోన్యాక్ తనతో రాహుల్ గాంధీ అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ విషయంలో రాహుల్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయ్యే అవకాశం ఉన్నదంటున్నారు. అసెంబ్లీ సమావేశాలప్పుడు ఏదో వివాదం రేకెత్తి ఒకరిపైకొకరులంఘించటం, ఘర్షణపడటం, కుర్చీలు విసురుకోవటం,దుర్భాషలాడుకోవటం రాష్ట్రాల్లో సర్వసాధారణమైంది. కానీ ఇదేమిటి... దేశమంతటికీ ప్రాతినిధ్యం వహించే అత్యున్నత చట్టసభ ఇంత చట్టుబండలు కావటం ముందూ మునుపూ విన్నామా? సమావేశాల ప్రారంభంలోనే అదానీ వ్యవహారంపై విపక్షాలు పెద్ద రగడ సృష్టించాయి. ఆయనపై అమెరికాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, అరెస్టు చేస్తారని వచ్చిన వార్తలు నిజం కావని ప్రముఖ న్యాయవాదులు చెప్పాక అది సద్దుమణిగింది. వివాదాలు ఉండొచ్చు... విధానాల విషయంలో విభేదాలుండొచ్చు. కానీ చట్టసభ అనేది అధి కార, విపక్షాలు ప్రజలకు గరిష్టంగా మేలు చేయటానికి గల అవకాశాలను అన్వేషించే వేదిక. తమ నిర్ణయాల పర్యవసానం గుర్తెరగకుండా పాలకపక్షం ప్రవర్తిస్తున్నప్పుడు విపక్షాలు నిరసన గళం వినిపిస్తాయి. అందువల్ల పాలకపక్షం తనను తాను సరిదిద్దుకునే ఆస్కారం కూడా ఉంటుంది. అది లేనప్పుడు కాస్త ఆలస్యం కావొచ్చుగానీ... అధికార పక్షానికి ప్రజలే కళ్లు తెరిపిస్తారు. ఇందిరాగాంధీ ఏలుబడిలో ఎమర్జెన్సీ విధించినప్పుడేమైంది? ఆ తర్వాత వచ్చిన జనతాపార్టీ ప్రభుత్వం ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా రద్దుచేసినప్పుడు భంగపాటు తప్పలేదు. ఏకంగా 400 మంది సభ్యుల బలం ఉన్న రాజీవ్‌గాంధీ ఏకపక్షంగా వ్యవహరించినప్పుడు కూడా ఆయనకు చేదు అను భవాలే ఎదురయ్యాయి. 2020లో వచ్చిన సాగుచట్టాలు కూడా ఎన్డీయే సర్కారు ఉపసంహరించు కోక తప్పలేదు. ఏ విషయంలోనైనా తక్షణమే అమీతుమీ తేల్చుకోవాలనుకునే మనస్తత్వం వల్ల ఉన్న సమస్య కాస్తా మరింత జటిలమవుతున్నది. ఇటీవలి కాలంలో చట్టసభలు బలప్రదర్శన వేదికలవు తున్నాయి. సమస్య ఎదురైనప్పుడు దాని ఆధారంగా అవతలి పక్షం అంతరంగాన్ని బయటపెట్టి ప్రజలు గ్రహించేలా చేయటం అనే మార్గాన్ని వదిలి బాహాబాహీ తలపడటం అనేది దుష్ట సంప్రదాయం. అందువల్ల చట్టసభ అంటే సాధారణ పౌరుల్లో చులకన భావం ఏర్పడటం తప్ప సాధించే దేమీ ఉండదు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఎవరు అవమానించారు... ఎవరు నెత్తిన పెట్టుకున్నారన్న విషయమై ఏర్పడిన వివాదం కాస్తా ముదిరి పరస్పరం క్రిమినల్ కేసులు పెట్టుకోవటం వరకూ పోవటం విచారకరం. బీజేపీ ఎంపీలు అప్పటికే బైఠాయించిన ప్రధాన ద్వారంవైపునుంచే పార్లమెంటులోకి ప్రవేశించాలని కాంగ్రెస్ అనుకోవటం వల్ల బాహాబాహీకి దిగే పరిస్థితి ఏర్పడింది. వాస్తవానికి వేరే ద్వారంనుంచి వెళ్లమని భద్రతా సిబ్బంది చేసిన సూచనను రాహుల్ గాంధీ బేఖాతరు చేశారని, పైగా ఇతర సభ్యులను రెచ్చగొట్టారని బీజేపీ ఫిర్యాదు సారాంశం. దేశంలో ఏదో ఒకమూల నిత్యమూ సాగిపోతున్న విషాద ఉదంతాలు గమనిస్తే డాక్టర్ అంబేడ్కర్ నిజమైన వారసులెవరన్న అంశంలో భౌతికంగా తలపడిన రెండు పక్షాలూ సిగ్గుపడాల్సి వస్తుంది. ఒకపక్క పార్లమెంటులో ఈ తమాషా నడుస్తుండగానే తన పెళ్లికి ముచ్చటపడి గుర్రంపై ఊరేగుతున్న ఒక దళిత యువకుడిపై ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఆధిపత్య కులాలవారు దాడిచేసి కొట్టారన్న వార్త వెలువడింది. ఇది ఏదో యాదృచ్ఛికంగా కులోన్మాదులు చేసిన చర్య కాదు. దశాబ్దాలుగా ఇలాంటి ఘోరాలు సాగుతూనే ఉన్నాయి. తాము ఉపయోగించే బావిలో లేదా చెరువులో దప్పిక తీర్చుకున్నారన్న ఆగ్రహంతో దళితులపై దాడులు చేసే సంస్కృతి ఇంకా పోలేదు. చాలాచోట్ల రెండు గ్లాసుల విధానం ఇంకా సజీవంగా ఉంది. మన రాజ్యాంగం అమల్లోకొచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా చర్చిస్తుండగానే... డాక్టర్ అంబేద్కర్ వారసత్వం గురించి పార్టీలు పోటీపడుతుండగానే వాస్తవ స్థితిగతులు ఇలా ఉన్నాయి. సైద్ధాంతిక విభేదాలను ఆ స్థాయిలో మాట్లాడుకుంటే, ఆరోగ్యకరమైన చర్చల ద్వారా అన్ని విషయాలనూ ప్రజలకు తేటతెల్లం చేస్తే మెరుగైన ఫలితం వస్తుంది. నిజానిజాలేమిటో అందరూ గ్రహిస్తారు. డాక్టర్ అంబేద్కర్ తన జీవితకాలమంతా రాజీలేని పోరాటం చేశారు. మెజారిటీ ప్రజానీకం ప్రయోజనాలను దెబ్బతీసే భావాలనూ, చర్యలనూ అడుగడుగునా తీవ్రంగా వ్యతిరేకించారు. ఉద్యమాలు నిర్వహించారు. అంతేతప్ప అవతలిపక్షంపై హింసకు దిగలేదు. ఆయన వారసత్వం తమదేనంటున్నవారు వాస్తవానికి తమ చర్యల ద్వారా ఆ మహనీయుడి స్మృతికీ, ముఖ్యంగా ఆయన నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగానికీ అపచారం చేస్తున్నామని గుర్తిస్తే మంచిది.

# మను'వాదం' బద్ధలైన వేళ!



కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధ, గురువారాల్లో కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. 'అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టు కున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బీజేపీ అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోడీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. అమిత్‌షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బీజేపీ ఎంపీలు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగానే బీజేపీ అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అథ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనం లోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలి.

# ప్రారంభమైన భవానీ దీక్ష విరమణ



విజయవాడ : భవానీ దీక్ష విరమణ నేడు ప్రాంరింభమైంది. దీక్ష విరమణ చేసేందుకు భవానీలు భారీగా విజయవాడకు చేరుకుంటున్నారు. దీక్షల విరమణ కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భవానీ విజయవాడకు తరలివస్తున్నారు. భవానీలు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేసింది. దీక్ష విరమణ నమోదు చేసుకోవడంతో పాటు ప్రసాదములు అడ్వాన్స్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. ఈ క్రమంలో మూడు హోమ గుండాలకు దేవాలయం ఈవో కేఏస్ రామారావు అగ్ని ప్రతిష్టాపన చేశారు. భవానీల దీక్ష విరమణ కార్యక్రమం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. దుర్గమ్మ భక్తులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా చూడాలని సీఎం చంద్రబాబు.. అధికారులకు సూచించారు. భవానీల దీక్ష విరమణ ప్రారంభం కానుండడంతో ఏర్పాట్లపై జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే సమీక్షా నిర్వహించారు. ఆ క్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్రతోపాటు నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఢిల్లీని ఆవరించిన దట్టమైన పొగమంచు



ఢిల్లీ: ఢిల్లీని దట్టమైన పొగమంచు శనివారం ఉదయం ఆవరించింది. ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 8 డిగ్రీల సెల్సియస్ గా, గరిష్ట ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండి) పేర్కొంది. ఢిల్లీలో మొత్తం వాయు నాణ్యత సూచిక (ఎక్యూఐ) 398గా నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇది 'తీవ్రమైన' కేటగిరికి దగ్గరగా ఉంటుందని పేర్కొంది. ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో గాలి నాణ్యత సూచి 414గా, సెక్టార్ 8లో 413, ఢిల్లీ యూనివర్సిటీ ఉత్తర క్యాంపస్‌లో 376, లోధి రోడ్‌లో 362గా నమోదు అయిందని పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్లోని మారుమూల ప్రాంతాలలో తీవ్రమైన చలిగాలుల పరిస్థితులను ఐఎండి అంచనా వేసింది. ఇది పంజాబ్, రాజస్థాన్‌లలో చలిగాలుల పరిస్థితులను కూడా అంచనా వేసింది.

# ఆ పదవికి అమిత్ షా అనర్హులు

## అంబేద్కర్‌పై వ్యాఖ్యలను ఖండించిన ఐద్వా



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని ఐద్వా పేర్కొంది. పైగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు మద్దతుగా నిలబడడం సిగ్గుచేటైన వ్యవహారమని విమర్శించింది. ఈ వ్యాఖ్యలతో హోం మంత్రి, బిజెపి-ఆర్ఎస్ఎస్ మనువాదీ వైఖరి బయటపడిందని వ్యాఖ్యానించింది. ఇటువంటి విపరీత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ఇక కేంద్ర హోం మంత్రి పదవిలో కొనసాగడానికి అర్హత లేదని ఐద్వా పేర్కొంది. ఈ వ్యాఖ్యలకు నిరసనగా ఇతర మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య, లౌకిక వర్గాలతో కలిసి దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఐద్వా ప్రకటించింది.

# మోహన్ భగవత్ మరో కపట నాటకం



పూణె : ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ మరో కపట నాటకానికి తెర తీశారు. వారణాసిలో జ్ఞాన్ వాపి, మధురలో షాహి ఈద్గా, శంభాల్‌లోని షాహి జామా మసీదుల కింద ఆలయాలు ఉన్నాయంటూ ఒక వైపు మత విద్వేషాలను రెచ్చగొడుతూ, మరో వైపు మందిర్-మసీదు వివాదాలు తలెత్తుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. 'విశ్వగురు భారత్' అన్న అంశంపై సహజీవన్ అనే ఓ ఎన్‌జివో సంస్థ గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మోసపూరిత ప్రకటనలకు పెట్టింది పేరైన ఆరెస్సెస్ చీఫ్ లెక్చరిస్తూ, "ఉగ్రవాదం, దుందుడుకుతనం, బలవంతపు చర్యలు, ఇతర దేవుళ్లను కించపరచడం మన దేశ లక్షణం కాదని" సెలవిచ్చారు. ఇతర మతాలను కించపరిచే ధోరణి పెరుగుతోందని, ఇది మంచిది కాదని అన్నారు. వారణాసిలో గ్యాన్‌వాపి మసీదు వివాదంపై తదుపరి సర్వేకు సంబంధించిన కేసులో విచారణను అలహాబాద్ హైకోర్టు వాయిదా వేసిన కొద్ది సేపటికే ఆరెస్సెస్ చీఫ్ ఈ సూక్తి ముక్తావళిని వినిపించడం గమనార్హం. దశాబ్దాల నాటి మసీదులు హిందూ ఆలయాలను కూలదోసి కట్టారంటూ కోర్టుల్లో సంఘ్ పరివార్ గ్రూపులు దేశవ్యాపితంగా కోర్టుల్లో పిటిషన్లు మీద పిటిషన్లు వేస్తూ, మత ఘర్షణలు రెచ్చగొడుతుంటే ఎన్నడూ నోరు మెదపని భగవత్ మత సామరస్యం, దయాగుణం గురించి లెక్చరిస్తున్నారు. అంబేద్కర్ గురించి రాజ్యసభలో అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై దేశవ్యాపితంగా నిరసనాగ్రహాలు వ్యక్తమవుతున్న తరుణంలో దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ కపట నాటకానికి తెర తీసినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. మత విభజనలు సృష్టించడం ద్వారా 'హిందూ లీడర్లు' కాలేరు, మసీదుల కింద శివలింగాల గురించి వెతకొద్దు, భారత్‌లో అందరూ సామరస్యంతో జీవిస్తున్నారని ప్రపంచానికి సందేశమివ్వాలి వంటి డైలాగులను ఆయన వల్లించారు. రైతుల ఉద్యమాన్ని ఆరెస్సెస్ కనుసన్నల్లోని బిజెపి ప్రభుత్వం ఒక వైపు అణచివేస్తుంటే, ఈయనగారు రైతుల పరిస్థితి పై మొసలి కన్నీరు కార్చారు. భగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ ఎక్స్‌లో స్పందిస్తూ ఆరెస్సెస్ చీఫ్ మాటలను సంఘపరివార్‌కు శిరోధార్యం కావాలని అన్నారు

# 15కి చేరిన మృతుల సంఖ్య



ముంబయి : ముంబయి ఫెర్రీ ప్రమాదంలో మృతుల సంఖ్య 15కి చేరింది. ఈ ప్రమాదంలో గల్లంతయిన ఏడేళ్ల జోహాన్ పటాన్ అనే బాలుడి మృతదేహాన్ని శనివారం వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో బాలుని తల్లి కూడా చనిపోయింది. వీరు గోవాకి చెందినవారిగా అధికారులు గుర్తించారు. డిసెంబర్ 18వ తేదీన ముంబయి తీరంలో భారత నావికాదళానికి చెందిన స్పీడ్ బోట్ పట్టుతప్పి ప్రయాణీకుల ఫెర్రీని ఢకొట్టింది. దీంతో ఫెర్రీలో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణీకులు నీటిలో పడిపోయారు. నావికాదళం, కోస్ట్‌గార్డ్ దళాలు సహాయక చర్యల్లో పాల్గొని మృతదేహాలను వెలికితీశాయి. ఈ ప్రమాదంలో 13 మంది చనిపోయారు. తాజాగా మృతుల సంఖ్య 15కి చేరినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ ఘటనపై పోలీసులు స్పందించారు. మహారాష్ట్ర మారిటైమ్ బోర్డ్ (ఎంఎంబి) 84 మంది ప్రయాణీకులకే అనుమతిచినిచ్చింది. కానీ ప్రమాదం జరిగిన రోజు అదనంగా ఆరుగురు ఫెర్రీలో ఎక్కారు. దీంతో ఓవర్‌లోడ్ కారణంగా పట్టుతప్పిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఎంఎంబి విచారణ ప్రారంభించింది. ఇన్‌ల్యాండ్ వెసెల్ చట్టాన్ని ఉల్లంఘించి ప్రయాణీకుల్ని ఎక్కువమంది ఫెర్రీలోకి ఎక్కించడం వల్ల దాని లైసెన్స్‌ను ఎంఎంబి రద్దు చేసింది. మరోవైపు నేవీ క్రాఫ్ట్ డ్రైవర్‌పై కొలాబా పోలీస్ స్టేషన్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యలపై చర్చలేకుండానే..

## ముగిసిన పార్లమెంట్
## లోక్‌సభలో 20, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు
## రెండింటిలోనూ కలిపి కొత్తగా ఏడు బిల్లులకు ఆమోదం
## వాయిదాలు..అంతరాయాలతో విలువైన సమయం వృధా



న్యూఢిల్లీ - పార్లమెంట్ శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. నవంబర్ 25న ఈ సమావేశాలు ప్రారంభమైన విషయం విదితమే. మొత్తం 26 రోజులకుగానూ.. లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు జరిగాయి. పార్లమెంట్ ముగిసిన అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ పనితీరుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. లోక్‌సభలో 54.5 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకత జరిగింది. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టగా లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లుకు ఉభయ సభల్లోనూ ఆమోదం లభించింది. 75 ఏండ్ల రాజ్యాంగంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అందులో స్మారక నాణెం, స్టాంప్, రెండు పుస్తకాలను విడుదల చేశారు. అలాగే, రాజ్యాంగంపై ఉభయ సభల్లోనూ చర్చ జరిగింది. లోక్‌సభలో 15.43 గంటల పాటు జరిగిన చర్చలో 62 మంది ఎంపీలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. లోక్‌సభలో ప్రధాని మోడీ, రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చర్చకు సమాధానమిచ్చారు. రాజ్యసభలో అమిత్‌షా చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో, బీజేపీ ఆత్మరక్షణలో పడింది. అలాగే, 2024-25 సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై లోక్‌సభలో 7.21 గంటల పాటు చర్చ జరిగింది. సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌ను ఆమోదించారు. అలాగే వివాదాస్పద జమిలీ ఎన్నికల (ఒకే దేశం.. ఒకే ఎన్నిక)కు సంబంధించి రెండు రాజ్యాంగ సవరణ బిల్లులలో రాజ్యాంగ (129) సవరణ బిల్లును లోక్‌సభ, రాష్ట్రాలకు ఏకకాలంలో నిర్వహించడానికి, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. తగిన మెజారిటీ లేకపోవడంతో ఈ రెండు బిల్లులపై 39 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేశారు. అయితే ఈ పార్లమెంట్ సమావేశాలను అదానీ ముడుపుల వ్యవహారం, అంబేద్కర్‌ను అవమానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో పాటు ప్రభుత్వ వైఖరికి సంబంధించిన అంశాలు కుదిపేశాయి.

### అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్షాల ఆందోళన

శుక్రవారం లోక్‌సభ ప్రారంభం కాగానే జమిలీ బిల్లును జేపీసీకి పంపాలనే తీర్మానంపై లోక్‌సభ ఆమోదం తెలిపింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. వారి ఆందోళన కొనసాగుతుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని కూడా సభలో ఉన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జేపీసీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత, అమిత్ షా వ్యాఖ్యలపై సభలో ప్రతిపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు.

### అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీల ఆందోళన

శుక్రవారం ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీలు ఆందోళన చేపట్టారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుబట్టారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన ఆయన రాజీనామా చేయాలని నినాదాల హోరెత్తించారు. సభ్యులంతా అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళనలో పాల్గొన్నారు. జైభీం అంటూ నినాదాలిచ్చారు.

### వృధా

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు వాయిదాలు, అంతరాయాలను ఎదుర్కొన్నాయి. మూడో సెషన్‌లో 65 గంటలు, మొత్తం మూడు సెషన్‌లలో కలిపి 70 గంటలకు పైగా సమయాన్ని కోల్పోయాయి. నవంబర్ 25న ప్రారంభమైన ఈ సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబర్ 19న లోక్‌సభలో ఘర్షణ, ప్రతిపక్ష ఎంపీల నిరసనల నేపథ్యంలోనే పార్లమెంటు సమావేశాలు ముగిశాయి. శుక్రవారం ఉభయసభలూ నిరవధికంగా వాయిదాపడ్డాయి. కాగా, అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభ మొదటి సెషన్‌లో 5.37 గంటల సమయం వృధా అయ్యింది. రెండో సెషన్‌లో 1.53 గంటలు, ముగింపు సెషన్‌లో ఆశ్చర్యకరంగా 65.15 గంటల సమయాన్ని లోక్‌సభ కోల్పోయింది. లోక్‌సభ తొలి సెషన్‌లో 7 గంటలు, రెండో సెషన్‌లో 15 గంటలు, మూడో సెషన్‌లో 20 గంటల పాటు సమావేశాలు జరిగాయి. తొలి సెషన్‌లో ఏడు గంటలు, రెండో సెషన్‌లో 33 గంటలకుపైగా, మూడో సెషన్‌లో 21.7 గంటల పాటు చర్చల్లో ఎంపీలు పాల్గొన్నారు. మరోవైపు, రాజ్యసభ తొలి సెషన్‌లో 34.16 గంటల పాటు చర్చ జరిగింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే, మూడో సెషన్‌లో చర్చల సమయం 62 గంటల కనిష్టస్థాయికి పడిపోయింది.

# వలసలు ఆగేదెలా?




విశ్వవ్యాప్తంగా అధిక సంఖ్యలో పెరుగుతున్న వలసలను పరిశీలించిన ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ 1990 డిసెంబర్ 18న జరిగిన సమావేశంలో 'వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ' గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రపంచ వ్యాప్తంగా వలస వెళ్తున్న పౌరులందరి కోసం డిసెంబర్ 18ని అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా ప్రకటించింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం 'డిసెంబర్ 18 అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం' గా జరుపుకుంటున్నారు. వలస అంటే బతుకు దెరువు కోసం లేదా ఆర్థికాభివృద్ధి కోసం చేసుకునే 'నివాస మార్పు' గా భావించవచ్చు. వలసల వల్ల ఆటంకాలు ఎదురైనా కూడా అభివృద్ధి, మానవ వికాసం జరిగే అవకాశం ఉంది. ప్రజలు వలసలతో పలు అవకాశాలను పొందగలుగుతున్నప్పటికీ కష్టాలను కూడా ఎదుర్కోవలసి వస్తున్నది. వలసలు లేకుండా ప్రపంచ అభివృద్ధి లేదేమో అనిపిస్తుంది. వలసలకు ఎన్నో కారణాలు ఉన్నాయి. వలస అనేది వెళ్లేలా నెట్టివేయబడే పరిస్థితులు కొన్నైతే, ఉన్నచోట పరిస్థితులు అనుకూలంగా లేక మరొక చోట ఆకర్షణీయంగా ఉండడం మరొక కారణం. పేదరికం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు ఒక కారణమైతే, అధిక వేతనాలు, మెరుగైన జీవనం, ఇతర ప్రాంతాల్లోని అనుకూల పరిస్థితులు వలస వెళ్లడానికి మరొక కారణంగా చెప్పవచ్చు. పని కోసం, బతుకుదెరువు కోసం పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు గానీ, ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి గానీ వలస వెళ్లడాన్ని అంతర్గత వలసలు అంటారు. ఒక దేశం నుంచి మరొక దేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు అంటారు. ఉన్న ఊర్లో ఉపాధి కరువై బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు, దేశాలకు వెళ్లేవారు కొందరు, మరింత మెరుగైన జీవితం కోసం, అధిక సంపాదన కోసం వెళ్లేవారు మరికొందరు. కొన్ని మిలియన్ల వలసదారులు చేసిన సహకారాన్ని గుర్తుంచుకొని వారిని గౌరవించుకోవలసిన అవసరం ఉంది. వలసదారుల వల్ల సమాజానికి కలిగే ప్రయోజనం ప్రజలకు తెలిస్తే, వలసదారులను గౌరవిస్తూ వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చు. ఈ చొరవపై ఆధారపడి డిసెంబర్ 18 వలస హక్కుల అంతర్జాతీయ, వలసదారుల హక్కులపై అంతర్జాతీయ వలస దినోత్సవం ఐక్యరాజ్యసమితి ప్రకటన ఒక ముఖ్యమైన దశగా భావించవచ్చు. ఇది వలసదారుల రక్షణకు సంబంధించిన వారందరికీ ఉపయుక్తంగా ఉంది. మానవ హక్కులు, వలసదారుల ప్రాథమిక స్వేచ్ఛపై సమాచారాన్ని వ్యాప్తి చేయడం, అనుభవాలను పంచుకోవడం, వలసదారుల రక్షణను నిర్ధారించడానికి చర్యలు చేపట్టడం ద్వారా, ఈ రోజుకు గౌరవం ఇవ్వవచ్చునని చాలా దేశాలు దీనిని ఆమోదించాయి. ఇంకా ఆమోదించని దేశాలు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం రోజు ప్రతి దేశంలోని వలసదారులను గుర్తించి వారి సేవలను అభినందిస్తూ, వారికి ఉన్న ప్రాథమిక హక్కులకు ఎలాంటి భంగం కలుగనీయమనే ధైర్యం ఇవ్వవలసిన అవసరం ఉంది. వారికి గౌరవాన్ని కల్పించడం వల్ల వారి సేవతో దేశాభివృద్ధి జరుగుతున్న విషయం మరిచిపోవద్దు. ప్రవాసులకు అన్ని విధాలుగా రాయితీలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తే అనతి కాలంలో అభివృద్ధిని సాధించవచ్చు. ప్రపంచమంతా కలసి ఒక యూనిట్ గా మారుతున్న తరుణంలో వలస అనేది నిరంతరం జరిగే ప్రక్రియగా మనం భావించవచ్చు. గత చరిత్రను పరిశీలన చేస్తే కారణం ఏదైనా వలస అనేది సాధారణం అనే విషయం మనకు అర్థమవుతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో స్వస్థలాల నుంచి వేరే చోటికి తరలివెళ్లే వారి సంఖ్య 45.5 కోట్లు. ఇది క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం ప్రతి సంవత్సరం దాదాపు కోటి 40 లక్షల మంది ఒక చోటు నుండి మరో చోటుకు వలసలు చోటుచేసుకుంటున్నాయని లెక్కలు తెలుపుతున్నాయి. 1979లో అంతర్ రాష్ట్ర వలస కార్మిక చట్టం వచ్చింది. వేతనాలు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు మెరుగుపరచడం, శ్రమ దోపిడీని నిరోధించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. చట్టం ఉన్నప్పటికీ అమలు అనేది పగడ్బందీగా జరగాలికదా. ప్రపంచ వ్యాప్తంగా 130కి పైగా దేశాలలో మూడు కోట్ల మంది ప్రవాస భారతీయులు, భారత సంతతి ప్రజలు నివసిస్తున్నారని ఒక అంచనా. తెలంగాణ ప్రాంతం నుంచి 1970లో వలసలు ప్రారంభమయ్యాయి. అప్పుడే గల్ఫ్ దేశా ల్లో పెట్రోల్ నిల్వలు బయటపడటంతో అక్కడ కూలీల అవసరం ఏర్పడింది. ఇక్కడ బతుకు దెరువులేని రైతులకు, వ్యవసాయ కూలీలకు అక్కడ మంచి అవకాశం దొరికింది. తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులు తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేలా చూస్తున్నారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల జైలుపాలు అవుతున్న వారిని ఆదుకోవడంలో వెనుకబడి వున్నాం. ప్రమాదవశాత్తు మరణించిన వలసదారుని మృతదేహం సొంత గ్రామానికి చేర్చడం అనేది ఇప్పుడు కష్టంగా ఉంది. కుటుంబాన్ని వదిలి పొట్టకూటి కోసం వెళ్లిన వలస కార్మికులకు అక్కడి ప్రభుత్వాలు, ఇక్కడి ప్రభుత్వాలు అండగా ఉండి జరగరాని ఘోరం ఏదైనా జరిగితే వెంటనే తగు చర్యలు తీసుకొని లబ్ధి చేకూర్చవలసిన బాధ్యత ఇరు దేశాల ప్రభుత్వాలపై ఉంది. ఒకప్పుడు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి మాత్రమే వలస వెళ్ళేవారు. కానీ నేడు గ్రామాలను దాటి ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు, ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి వలసపోవడం అనేది సర్వసాధారణం అయిందని మనం చూస్తున్నాం. ప్రవాసులుగా వెళ్లినవారి ఇప్పుడిప్పుడే వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. రాజకీయ రంగంలో కూడా కొంతమంది అడుగుపెట్టి విజయాలు సాధించిన సందర్భాన్ని మనం గుర్తించవచ్చు. తమ ఉనికిని కాపాడుకుంటూ, మాతృదేశంపై మమకారం చూపుతూ మరెందరికో సహకారాన్ని అందిస్తున్న.. 'ఏ దేశమేగినా ఎందుకాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని' అనే మాటను నిజం చేయాల్సిన బాధ్యత కూడా ప్రవాసుల మీద వుంది.

# మహిళలకు ఉచిత బస్ పథకం...అమలు దిశగా ఏపీ సర్కారు కీలక నిర్ణయం

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై తాజాగా దృష్టి సారిస్తోంది. ఇందులో ప్రధానంగా మహిళల ప్రయాణానికి ఉచిత బస్ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఈ పథకం అమలుపై సమగ్రమైన అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### మంత్రుల కమిటీ ఏర్పాటు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని చైర్మన్‌గా నియమించి, హోం శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రులను సభ్యులుగా చేర్చుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. దీంతో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో హోం మంత్రి అనిత మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిలు ఈ కమిటీలు సభ్యులుగా వ్యవహరించబోతున్నారు

### పథకం అమలవుతున్న రాష్ట్రాల పర్యటన - అధ్యయనం

గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులలో అనేక అంశాలని పేర్కొంది. ప్రధానంగా ఇప్పటికే ఈ పథకం అమలవుతున్న రాష్ట్రాలను సందర్శించి, అక్కడి అమలు విధానాన్ని పరిశీలించి, అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఈ కమిటీకి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చింది.




### ఏ రాష్ట్రాల్లో అమలవుతోంది?

మహిళల ప్రయాణ సౌకర్యం కోసం ఉచిత బస్ పథకాన్ని అమలు చేసిన కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోంది. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో ఈ పథకం అమలవుతోంది.

### కమిటీ నివేదిక దేనిపై ఉండబోతోంది

ప్రధానంగా ఈ క్యాబినెట్ పలు కీలక అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఎంతమంది మహిళలు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని వినియోగించుకునే అవకాశం ఉంది? ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరి ప్రయాణించే మహిళల సంఖ్య ఎంత? పథకం అమలైన తర్వాత ఇతర రాష్ట్రాల్లో పెరిగిన ఆక్యుపెన్సీ ఎంత? అందుకు అవసరమైన బస్సులు ఎన్ని? ఏ బస్సు సర్వీసులలో ఈ పథకాన్ని అమలు చేయాలి? కేవలం జిల్లాల వరకు మాత్రమే దీన్ని పరిమితం చేయాలనా? లాంటి అనేక అంశాలపై ఈ కమిటీ నివేదిక ఇవ్వబోతుంది

### సూపర్ సిక్స్ పథకాల్లో భాగం

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో ఇది ఒకటిగా ఉంది. ఇప్పటికే ఇందులో భాగంగా దీపం పథకాన్ని అమలు చేసి సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్స్ ఉచితంగా అందించే పథకానికి ఇటీవలనే స్వీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం. దీపావళి నుంచి ఈ పథకం ప్రస్తుతం అమల్లో ఉంది. ఈ పథకం ద్వారా మహిళలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఉచితంగా అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. మిగతా ఐదు పథకాలతో పాటు ఈ పథకం కూడా త్వరలో అమలులోకి రానుంది ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు ప్రయాణంలో ఆర్థిక భారం తగ్గించడంలో తోడ్పడుతుందన్న అభిప్రాయం ప్రభుత్వానిది. పథకం పూర్తి స్థాయిలో అమలవ్వడం ద్వారా మహిళలు మరింత స్వేచ్ఛగా, సురక్షితంగా ప్రయాణించగలగడం సాధ్యమవుతుందన్నది ప్రభుత్వ వర్గాల వాదన

# రష్మిక.. కనీసం పెళ్లికి అయినా గంట టైమిస్తుందా?



‘పుష్ప 2 ది రూల్’ అద్భుత విజయాన్ని ఆస్వాధిస్తోంది రష్మిక మందన్న. ఈ సమయంలో తన వ్యక్తిగత కమిట్ మెంట్లను కూడా విడిచిపెట్టడం లేదు. తాజాగా తన బెస్ట్ ఫ్రెండ్ సంగీత్ కార్యక్రమానికి రష్మిక హాజరయ్యారు. సంగీత్ వేడుక కోసం గంటసేపు ప్రయాణించి కేవలం 15 నిమిషాలు మాత్రమే అక్కడ సమయం గడిపానని చెప్పారు. ప్రయాణ సమయాన్ని కూడా అక్కడ స్నేహితురాలి కోసం కేటాయించలేకపోయింది. వెంటనే తిరుగు ప్రయాణం అయ్యానని తెలిపింది. స్నేహితురాలి సంగీత్ కార్య క్రమం నుంచి ఫోటోలను కూడా రష్మిక షేర్ చేసారు. పొడవాటి కుర్తా, పైజామా, దుపట్టాతో ఆకర్షణీయమైన దుస్తుల్లో రష్మిక ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రస్తుతం ఈవెంట్ కి సంబంధించిన ఓ మూడు ఫోటోలు అంతర్జాలంలో షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. “వరుస కమిట్‌మెంట్ల కారణంగా ఈ వేడుకలో ఎక్కువ సమయం గడపలేకపోయానని రష్మిక వెల్లడించారు. నా బెస్టీ శ్రావ్యవర్మ సంగీత్ కోసం.. గంట పాటు అటూ ఇటూ ప్రయాణించాను. కేవలం 15 నిమిషాలు మాత్రమే వేడుకలో ఉ న్నాను. కానీ తనను కలిసినందుకు గర్వంగా ఉంది” అని రష్మిక సోషల్ మీడియాలో రాసారు. మై హీరోయిన్ మూమెంట్... సరైన సమయానికి అసైన్‌మెంట్ కోసం చేరుకునే మోడల్స్, నటీనటులు ఎల్లప్పుడూ ఆకర్షిస్తారు. అనుకున్నది సాధించడానికి నేను నా జీవి తంలో నిజంగా చాలా కష్టపడ్డాను. నేను-కొంతవరకు-సాధించానని అనుకుంటున్నాను అని రష్మిక తెలిపింది. సరైన వ్యక్తు లతో కలిసి పని చేయడం కూడా ముఖ్యం. తెరవెనక పని చేసే సాంకేతిక నిపుణుల సాయంతోను ఇదంతా సాధ్యమైంది అని వెల్లడించింది.





# ఆదమరిచి కెమెరా ముందు ఉత్తమ నటి

జాతీయ ఉత్తమ నటిగా ఆమె సుప్రసిద్ధురాలు. కెరీర్‌లో ఎన్నో ఫైనెస్ట్ పెర్ఫామెన్సెస్‌తో ప్రజల హృదయాల్లో నిలిచారు. 53 వయసులోను బిజీ నటి. ఏజ్‌లెస్ బ్యూటీగా నేటితరంతో పోటీపడుతూ దూసుకెళుతోంది. సోషల్ మీడియాల్లోను ఫోటోషూట్లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఈ సీనియర్ నటి ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. అయితే కెమెరా ముందు మైమరిచి రెచ్చిపోయింది. చెప్పులు గిరాటేసి.. సోఫాలో ఆదమరిచి కెమెరాకు ఫోజులిచ్చింది. బ్లాక్ ఫ్రాక్ ధరించి కెమెరా ముందు రెచ్చిపోయిన ఈ బ్యూటీ ఎవరో పరిచయం అవసరం లేదు. నటి టబు రకరకాల భంగిమలతో ఫోజులివ్వగా, కెమెరా ఫ్లాష్‌లు మెరిసాయి. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. 53ఏళ్ల వెటరన్ నటి టబు తన కెరీర్ ఆద్యంతం ప్రయోగాత్మక పాత్రల్లో నటించి మెప్పించారు. ఇటీవల %-%క్రూ%-% చిత్రంలో ఎయిర్ హోస్టెస్ గా గ్లామరస్ పాత్రలో ఆకట్టుకున్న టబు, ఆంగ్ల వెబ్ సిరీస్ %-%డూన్: ప్రొఫెసీ%-%లో అద్భుత నటనతో అలరించారని ప్రశంసలు అందుకుంటున్నారు. నటిగా సుదీర్ఘమైన అనుభవాన్ని ఉపయోగించి %-%డూన్%-% చిత్రంలో నన్ పాత్రలో నటించిందని ప్రశంసలు కురుస్తున్నాయి. పరిపూర్ణమైన నటప్రతిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుందని తిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుంఅమెరికా ప్రజలు, ఎన్నారైలు ప్రశంసిస్తున్నారు. డూన్‌లో కీలక పాత్రధారి ఎమిలీ వాట్సన్ టబును ప్రశంసిస్తూ.. %-%నిజమైన నిధి%-% అని వ్యాఖ్యానించారు. %--%టబుతో కలిసి పనిచేయడం చాలా అందమైన అనుభవం. ఆమె నిజమైన నిధి.. చాలా అందమైన ఉదారమైన వ్యక్తి.. అద్భుతమైన నటి.. మేం కలిసి కొంత నాణ్యమైన సమయాన్ని గడిపాము%--% అని ఎమిలీ హిందూస్తాన్ టైమ్స్‌తో అన్నారు. తాము కలిసి విందు వినోదాల్లో మునిగి తేలామని కూడా తెలిపారు.



# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్

గంగోత్రి, బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప ‘మసూద’ సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత ‘బలగం’ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ ‘ఉస్తాద్’ సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది. కావ్య కళ్యాణ్ రామ్ లాంటి హీరోయిన్స్ కి సరైన అవకాశాలు ఇస్తే స్టార్ హీరోయిన్ గా సత్తా చాటే అందం ఆమెకు ఉందని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ స్థాయిలో గ్లామర్ ఫోటోలను చూసిన తర్వాత ఎవరైన సరే కావ్యకి పిలిచి మరి అవకాశాలు ఇస్తారనే కామెంట్స్ చేస్తున్నారు.

# రకుల్ బంగారు ధగధగలు

సౌత్ ని విడిచిపెట్టి బాలీవుడ్‌కి వెళ్లిపోయింది రకుల్ ప్రీత్ సింగ్. అక్కడ బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రకుల్ కెరీర్ మరింత స్లో అయింది. ప్రస్తుతం దే దే ప్యార్ దే సీక్వెల్, భారతీయుడు 3 సినిమాలు మినహా కొత్త సినిమాకి సంతకం చేసిందే లేదు. అయితే సోషల్ మీడియాల వేదికగా రకుల్ తన అభిమానులకు టచ్ లో ఉంది. నిరంతరం ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ని యంగేజ్ చేస్తోంది. తాజాగా - ది పీకాక్ - మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్‌తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈ ఫోటోషూట్ లో రకుల్ బంగారు ధగధగలతో తళతళలాడింది. ఎంపిక చేసుకున్న పరికిణీ... వీ షేప్ బ్లౌజ్ కటింగ్ తనలోని ఆకర్షణను మరింత పెంచింది. ముఖ్యంగా గోల్డ్ ఛమ్కీలతో డిజైనర్ లుక్ ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న ప్రత్యేక డిజైనర్ లుక్ కి తగ్గట్టే మెడలో భారీతనం నిండిన ఆభరణాన్ని ధరించింది.



ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ది పీకాక్ తో చిట్ చాట్ లో రకుల్ కొన్ని ఆసక్తికర విషయాలను తెలిపింది. తాను చిన్నప్పటి నుంచి బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగానని.. షారూఖ్ నటించిన డిడిఎల్‌జే .. కుచ్ కుచ్ హోతా హై వంటి రొమాంటిక్ లవ్ స్టోరి సినిమాలను చూస్తానని తెలిపింది. బాలీవుడ్ లో రొమాన్స్ జానర్ కి పిచ్చి అభిమానిని అని కూడారకుల్ వెల్లడించింది. సినిమా అభిమానిగా అన్ని జానర్ల సినిమాలను చూస్తానని తెలిపింది. అలాగే మ్యూజిక్ క్యాసెట్లు కొనడాన్ని కూడా ఇష్టపడతానని వెల్లడించింది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296